నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శనివారం 10, జూన్ 2023 16 పేజీలు



# ఘనంగా స్వామివారి కల్యాణం



5లో...



ప్రభాతవార్త, సూర్యాపేట

జిల్లాలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఈ నెల 12 నుండి 20 వరకు పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు అధికారులు జిల్లాలో 22 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం, వృత్తి విద్యా కోర్సుల విద్యార్థులు 8405 మంది పరీక్షలు రాయనున్నారు.

- జిల్లాలో 22 పరీక్షా కేంద్రాలు
- పరీక్షలకు హాజరు కానున్న 8405 మంది విద్యార్థులు

# ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

5లో...



2లో...

# రెండవ విడత గొర్రెల పంపిణీ ప్రారంభించిన మంత్రి తలసాని

నకిరేకల్, జూన్ 9, ప్రభాతవార్త:

గొర్రెల పెంపకం వృత్తిగా జీవిస్తున్న గొల్ల, కురుములు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి సాధించాలనే ఉద్దేశంతో అర్హులైన గొల్ల కురుములకు గొర్రె పిల్లల యూనిట్‌లు పంపిణీ చేస్తున్నామని రాష్ట్ర పశు సంవర్ధకశాఖ, పాడిపరిశ్రమ, మత్స్య శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శుక్రవారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో సంక్షేమ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ దేశంలోనే ఒక అద్భుతమైన పథకాన్ని ప్రవేశపెట్టిన వ్యక్తి మన



# కుల వృత్తులకు ప్రోత్సాహం

## మాంసం ఎగుమతి చేసే స్థాయికి ఎదిగిన తెలంగాణ : మంత్రి జగదీష్‌రెడ్డి

2లో...

ప్రభాతవార్త, సూర్యాపేట

మాంసాన్ని దిగుమతి చేసుకునే స్థాయిలో ఉన్న తెలంగాణ నేడు ఎగుమతి చేసే స్థాయికి ఎదిగిందని, నల్లగొండ పొట్టేలు మాంసానికి మంచి డిమాండ్ ఉందని, తెలంగాణలో కులవృత్తులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. సూర్యాపేట నియోజకవర్గ పరిధిలోని టేకుమట్ల గ్రామంలో శుక్రవారం రెండవ విడత



2లో..

# వినూత్న పంటల సాగుకు శ్రీకారం



- సిరులు కురిపిస్తున్న డ్రాగన్ ఫ్రూట్
- పల్లె సీమలకు సైతం విస్తరణ
- వ్యవసాయాన్ని పండగలా చేసుకుంటున్న రైతన్న
- అత్యాధునిక పద్ధతిలో సేద్యం చేస్తున్న ప్రొఫెసర్, డాక్టర్ పారుపల్లి శ్రీనివాస్ (శ్రీశ్రీ)

హుజూర్‌నగర్‌టౌన్, ప్రభాతవార్త

ఒకప్పుడు వ్యవసాయం అంటే దండగ అనే చెప్పేవారు అందరు ..కానీ ఆధునిక పద్ధతులు, సరికొత్తపంటల సేద్య ంతో వ్యవసాయాన్ని పండగలా మారుస్తున్నారు కొందరు ఆదర్శ రైతులు. సంప్రదాయ పంటలకు భిన్నంగా కొత్త రకం సాగు పద్ధతులతో కాసులు కురిపిస్తున్నారు.



# కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ప్రజలు సంతోషంగా లేరు

## చందంపేట మండలంలో 85వ రోజు కొనసాగిన భట్టి విక్రమార్క పీపుల్స్‌మార్చ్ పాదయాత్ర

2వ పేజీలో...

# కుల వృత్తులకు ప్రభుత్వ ప్రోత్సాహం

(మొదటి పేజీ తరువాయి..)

గొర్రెల పంపిణీ చేసిన అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మాంసం ఉత్పత్తులకు డిమాండ్ పెరిగిందన్నారు. మాంసానికి ఉన్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని గొర్రెలను పెంచగలిగితే గొర్రెల కాపరులు ఆర్థికంగా బలపడతారన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ సంకల్పం కూడా అదే అన్నారు. గొర్రెల పంపిణీపై కొందరు చేస్తున్న విమర్శలు సరైంది కాదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోని నేతలు దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా నేడు విమర్శలు చేయడం ఎంత వరకు సమంజసమన్నారు. రానున్న రోజుల్లో గొర్రెల పెంపకం రాష్ట్రానికి పెద్ద పెట్టుబడిగా మారనుందన్నారు. గొర్రెల పెంపకానికి అనుబంధంగా పరిశ్రమలు ఏర్పాటు చేసే వెసులుబాటు ఉందన్నారు. ప్రతి లబ్ధిదారుడికి గొర్రెలు పంపిణీ చేస్తామన్నారు. కలెక్టర్ ఎస్. వె ంకట్రావ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపిపి రవీందర్‌రెడ్డి, జడ్పీటీసీ భిక్షం, జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలు:**

సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ అగ్రభాగాన నిలిచిందని ప్రజాసంక్షేమమే ధ్యేయంగా రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు ప్రజారంజక పాలన అందిస్తున్నామని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానికంగా దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సంక్షేమ దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నేడు తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నారు. తెలంగాణలో రైతుబంధు, దళిత బంధు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, గృహాలు, పారిశ్రామిక రంగాలకు నిరంతర విద్యుత్ సరఫరా, రైతాంగానికి ఉచితంగా విద్యుత్ సరఫరా అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కు దక్కుతుందన్నారు. గత పాలకుల పాలనలో విద్యుత్ రంగం అస్తవ్యస్తంగా తయారైందన్నారు. 2014 తరువాత జిల్లాలో రూ. 34 వేల కోట్లతో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశామన్నారు. గిరిజన సంక్షేమ అభివృద్ధి శాఖ నుండి రూ. 5 లక్షల నిధులతో సూపర్ మార్కెట్ ఏర్పాటుకు, చికెన్, మటన్ సెంటర్లతో పాటు టిఫిన్ సెంటర్లు పెట్టుకునేందుకు గాను ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున చెక్కులను అందజేశారు. సూర్యాపేట నియోజకవర్గానికి చెందిన 215 మందికి కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఎస్. వెంకట్రావ్, అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్, మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టా కిషోర్, సూర్యాపేట జడ్పీటీసీ భిక్షం, జడ్పీ సీఈవో సురేష్‌కుమార్, డిటిడివో శంకర్, డిఎస్పీ నాగభూషణం, ఎంపిపిలు రవీందర్, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ ప్రభుత్వహయాంలో ప్రజలు సంతోషంగా లేరు

**చందంపేట, 9జూన్, ప్రభాతవార్త:**

సిఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర 85వ రోజు శుక్రవారం నల్లగొండ జిల్లా చందంపేట మండలంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జన నీరాజనం పలికారు. పాతూరు తండా గ్రామం నుంచి ప్రారంభం అయిన పాదయాత్ర కలమందతండా, ముర్పునూతల, గన్నేర్లపల్లి, క్రాస్‌రోడ్, పోలేపల్లి, బిల్డింగ్ తండా, మైనంపల్లి గేట్‌వరకు కొన సాగింది. దారిపొడవునా ఆయన ప్రజలను కలుస్తూ వారికి అభివాదం చేస్తూ, వారి సమస్యలు ఆలకిస్తూ ముందుకు కొనసాగించారు. మహిళా డప్పుకళాకారులు తమ ఆటపాటలతో విన్యాసాలతో పాదయాత్ర హుషారెత్తించారు. కాంగ్రెస్ జెండా రెపరెపలతో దాదాపు కిలోమీటర్‌మేర ర్యాలీగా పాదయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మండలంలోని గన్నేర్లపల్లి గ్రామంలో మహిళా కూలీలతో కలిసి పత్తి విత్తనాలు నాటారు. అనంతరం కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మండలంలోని పలు గ్రామాల రైతులు, కూలీలు తమ సమస్యలు విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఇందిరమ్మ రాజ్యం వస్తుందని ఇండ్లు రుణమాఫీ, పావలా వడ్డీ రుణాలు తప్పనిసరిగా ఇచ్చి ఆదుకుంటామని భట్టి విక్రమార్క వారికి భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజల సమస్యలు తీరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే బాలు నాయక్, కాంగ్రెస్ నాయకులు సిరాజ్‌ఖాన్, బిల్యానాయక్, ఎంపిపి పార్వతి చందునాయక్, జెడ్పీటిసి బుజ్జి, పిఏసిఎస్ చైర్మన్ జాల నరసింహారెడ్డి, ఎంపిటిసిలు, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్‌నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## రెండవ విడత గొర్రెల పంపిణీ ప్రారంభించిన మంత్రి తలసాని

(మొదటి పేజీ తరువాయి..)

సిఎం కెసిఆర్ అన్నారు. ఆయన ఆలోచన రూపందాల్చి రాష్ట్ర బడ్జెట్‌లో గొర్రెల పంపిణీకి 12వేల కోట్లు రూపాయను ప్రకటించారని ఆయన తెలిపారు. గొల్ల, కురుమలలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి సొసైటీలలో సభ్యత్వం కల్పించి ఒక యూనిట్‌కు 20గొర్రెపిల్లలు ఒక పొట్టేలును అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. గొర్రెల పంపిణీ యూనిట్లను ప్రకటించి ఇప్పటికే మొదటి విడతగా 50శాతం పంపిణీ చేశామన్నారు. కానీ మధ్యలో కరోనా వచ్చి వాయిదా పడిందన్నారు. అయినా సిఎం కెసిఆర్ రెండో విడత పంపిణీ చేయాలని తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో రెండో విడత పూర్తి చేయాలని తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో రెండో విడత పూర్తి చేయాలని తెలిపారు. అందులో భాగంగా పంపిణీకి ఏర్పాట్లు చేయగా మొదటి యూనిట్‌కు 1,12,000 ఉండగా రేట్లు పెరిగాయని గ్రహించిన ముఖ్యమంత్రి ఒక యూనిట్‌కు రూ. 1,75,000 పెంచి పథకాన్ని కొనసాగించాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఒక కోటి 90లక్షల గొర్రెలు ఉన్నాయని ఆయన తెలిపారు. ప్రజా సంక్షేమం అంటే ప్రజల సంక్షేమం కోసం ఎన్నుకున్న నాయకులు ప్రజలకు సేవ చేయాలన్నారు. ఈ రాష్ట్రంలో ఎలాంటి పైరవీలు లేకుండా రైతుబంధు డబ్బులు బ్యాంక్ అకౌంట్‌లో జమ చేస్తున్నామని ఆయన తెలిపారు. గ్రామాలలో వైకుంఠధామాలు, పల్లె ప్రకృతి వనాలు, నర్సరీలు, ఊరికో ట్రాక్టర్ ఇచ్చామన్నారు. రూ. 2000 పెన్షన్ అందజేస్తున్నాం అని ఆయన తెలిపారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోనే గొర్ల కాపరులు ఎక్కువగా ఉన్నది సూర్యాపేట, నల్లగొండ అన్నారు. తెలంగాణ ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకొని పదవ సంవత్సరం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 21రోజుల పాటు కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణ రాక ముందు 4లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరణ చేయగా ఉమ్మడి జిల్లాలో 40లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ చేసి జిల్లా రికార్డు సృష్టించి నల్లగొండ జిల్లా నెంబర్ వన్‌గా నిలిచిందన్నారు. సంక్షేమ రంగంలో 65వేల కోట్లు ఖర్చు చేస్తున ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని అన్నారు. 46లక్షల మందికి పెన్షన్‌లు అందిస్తున్నామని వివరించారు. చేపల ఉత్పత్తి నెంబర్ వన్‌గా ఉన్నామన అన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా పెండ్లీడుకు వచ్చిన ఆడపిల్లలకు ఆర్థిక సహాయం అందజేస్తున్నామని అన్నారు. ఒక వేయి ఉన్న పెన్షన్ 2వేలు పెంచామన్నారు. రుణమాఫీ, రైతుబంధు, రైతు భీమా ద్వారా రైతులకు ఆదుకుంటున్నామని ఆయన తెలిపారు. నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రంలో 100 పడకల ఆసుపత్రి సాధించుకొని నిర్మాణ దశలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ టి. వినయ్‌కృష్ణారెడ్డి, జిల్లా ఎస్పి అపూర్వరావు, గొర్రెల మేకల అభివృద్ధిసహకార సంస్థ చైర్మన్ దూదిమెట్ల బాలరాజుయాదవ్, డైరీ కార్పొరేషన్ చైర్మన్ సోమా భరత్, గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, నకిరేకల్ మున్సిపల్ చైర్మన్, అధనపుకలెక్టర్ ఖుష్బూ గుప్తా, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వినూత్న పంటల సాగుకు శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి..)

సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ మండలం శ్రీనివాసపురం గ్రామానికి చెందిన రైతు, ఆ ంగ్ల ప్రొఫెసర్, డాక్టర్ పారుపల్లి శ్రీనివాసరావు ఈ కోవలోకే వస్తారు. ఇప్పటికే సేంద్రియ పద్ధతుల్లో మామిడిని పండిస్తున్న ఆయన ఇటీవల డ్రాగన్ ఫ్రూట్ సాగుకు పూనుకున్నారు. తన వ్యవసాయక్షేత్రం లోనే నాలుగు ఎకరాలలో ఎకరానికి 5,500ల మొక్కల చొప్పున 22 వేల మొక్కలను నాటడం జరిగిందన్నారు. ఎకరాకు సుమారు రూ.15లక్షల ఆదాయాన్ని ఇస్తూ సిరుల పంటగా పేరున్న ఈ చైనా ఫ్రూట్‌కు సాగు చేసే పద్ధ తులు, అవసరమైన వనరుల గురించి పలు వివరాలను ఆయన పంచుకున్నారు.

**మొక్కల ఎంపికే కీలకం...**

దిగుబడి అధికంగా రావడంతోపాటు మార్కెట్‌లో మంచి ధరపలకాలంటే పంట నాణ్యత చాలా ముఖ్య ం. ఈ నేపథ్యంలో సాగు చేసేందుకు నాణ్యమైన ఎక్కువ దిగుబడిని ఇచ్చే మొక్కల ఎంపిక కీలకం. అలాంటి డ్రాగన్ ఫ్రూట్‌మొక్కల కోసం కేరళ, పశ్చిమబెంగాల్, గుజరాత్, మహారాష్ట్రలాంటి పలు ప్రాంతాలలో సుమారు 150 క్షేత్రాలలోడాక్టర్ పారుపల్లి శ్రీనివాసరావు పర్యటించారు. తద్వారా మంచి దిగుబడిని ఇచ్చే రకాలను ఎంచుకున్నారు. ప్రస్తుతం ఆయన తైవాన్ పింక్, సియాన్ రెడ్, మొరాకెల్ రెడ్, అమెరికన్ బ్యూటీ, ఆసిన్ వైట్, రాయల్ రెడ్, ఇజ్రాయిల్ ఎల్లో రకాలకు చెందిన డ్రాగన్ ఫ్రూట్‌ను నాలుగు ఎకరాలలో సాగు చేస్తున్నారు.

**మొక్కలు నాటేందుకు రెండు పద్ధతులు...**

డ్రాగన్ ఫ్రూట్ మొక్కలను నాటేందుకు పోల్స్ నిర్మాణం అవసరం. ప్రత్యేకంగా తయారు చేయించిన 10 అడుగులపోల్స్‌ను ఇందుకు ఉపయోగించాల్సి ఉంటుంది. పోల్స్ మధ్య 10 అడుగుల దూరంతోపాటు బోదెల మధ్య ట్రాక్టర్ తిరిగేందుకు వీలుగా 16 అడుగుల స్థలం వదిలేశారాయన. అయితే ఈ మొక ్కలను ట్రెల్లిస్‌మెథడ్, రింగ్‌సిస్టమ్‌అనే రెండు విధాలుగా నాటుకోవచ్చు. రింగ్‌సిస్టమ్‌లో ఎకరాకు 2వేల మొక ్కలు నాటవచ్చు. ఇందుకు సుమారు రూ.5లక్షల ఖర్చు వస్తుంది. ట్రెల్లిస్ మెథడ్‌లో అయితే ఎకరాకు 5,500 మొక ్కలు నాటుకోవచ్చు. ఈ పద్ధతిలో సాగు చేసేందుకు ఎకరాకు రూ.16లక్షల ఖర్చు వస ్తుంది. ప్రస్తుతం డాక్టర్ శ్రీనివాసరావు ట్రెల్లిస్ మెథడ్‌లో ఈపంటను సాగు చేస్తున్నారు. ట్రెల్లిస్ మెథడ్‌లో రెండు పోల్స్ మధ్య ఇరువైపులా 16 మొక్కలను నాటుకోవచ్చు. పోల్ కు ఇరువైపులా జింక్ కోటెడ్‌రాడ్స్, 4 ఎంఎం వైర్, రెండు వరుసల చొప్పున ఉండటంతో మొక్క దీనిపై వేలాడుతుంది.

**మొక్కలను ఇలా నాటాలి...**

డ్రాగన్ ఫ్రూట్ మొక ్కలను పూర్తి ఆర్గానిక్ విధానంలో నాటేందుకు పోల్స్ మధ్య అడుగు బోదె పోయాలి. వాటిలోవర్మికంపోస్ట్, పశువుల ఎరువు, గొర్రెలు, కోళ్ల పెంట కలపాలి. వీటితోపాటు ట్రైకోడెర్మా, సుడోమోనాస్, అజోస్పోరిల్లం, పాస్ఫరస్, సల్ఫర్ బ్యాక్టీరియా కలిపి బోదెల్లో కప్పి ఆపై మొక్కలు నాటాలి. ఆ తర్వాత వాటిపై సాఫ్ పిచికారీ చేయాలి. ప్రతి నాలుగు నెలలకు ఒకసారి బోదెను సరిచేస్తూ ఉండాలి. మొదటి మూడు నెలలవరకు ప్రతి మూడు రోజులకు ఒకసారి మందులను స్ప్రే చేయాలి. మొక్క నాటిన 15రోజుల వరకు నిద్రావస్థలోనే ఉంటుంది. అనంతరం వేరు పోసుకుంటుంది. కాపు వచ్చేందుకు 8నెలలు, పూత నుంచి కాయ తెంపే దశవరకు 45 రోజులసమయం పడుతుంది. చీమల నివారణకు పాల్‌డాల్ పౌడర్ చల్లడ ంతోపాటు, దోమల నివారణకు స్టిక్‌బ్యాగ్స్ వాడాలి.





**నీటి పొదుపుకోసం డ్రిప్ విధానం...**

డ్రాగన్ ఫ్రూట్ సాగుకు నీటి అవసరం తక్కువే. డ్రిప్ పద్ధతిలో నీటిని పొదుపు చేయవచ్చు. వేసవిలో ఉష్ణోగ్రతను తట్టుకునేందుకు స్ప్రింకర్ల ద్వారా 7.7 అడుగుల ఎత్తు నుండి నీటిని వెదజల్లాలి. డ్రిప్ ద్వారా ట్రైకోడెర్మా, సుడో మోనాస్, అజోస్పోరిల్లం, పాస్ఫరస్, సల్ఫర్ బ్యాక్టీరియా, జీవామృతం వారానికి ఒకసారి మొక్కలకు అందించాలి.

**దిగుబడి, మార్కెటింగ్...**

డ్రాగన్ ఫ్రూట్ సాగులో మంచి మెళకువలను పాటిస్తే ఎకరాకు 10 టన్నుల వరకు దిగుబడి వస్తుంది. వీటిని స్థా నిక వ్యాపారులతోపాటు హైదరాబాద్, ముంబై, పశ్చిమబెంగాల్ మార్కెట్లకు ఎగుమతి చేయవచ్చు. కిలోధర రూ.100లకు పైనే పలుకుతుంది. మొక్క నాటుకునేందుకు వీలయ్యే కాయ కాసిన భాగాన్ని రైతులకు విక్రయించడం ద్వారా మరికొంత ఆదాయం వస్తుంది.

**అంతర పంటల సాగుకు అనుకూలమే...**

డ్రాగన్ ఫ్రూట్ సాగు చేస్తున్న స్థలంలో అంతర పంటలను పండించవచ్చు. టమాటా, వేరుశెనగ, పుచ్చ, దోస, ఆకు కూరలను సాగు చేసుకోవచ్చు. అయితే ప్రధాన సమస్యగా ఉండే కలుపును మాత్రం ఎప్పటికపుడు తొలగిస్తు ఉండాలి.

**సలహాలు, సూచనలకు సంప్రదించండి...**

కొత ్తగా డ్రాగన్ ఫ్రూట్ సాగు చేయాలనుకునే వారికి సలహాలు, సూచనలు ఇచ్చేందుకు తానెప్పుడు సిద్ధమేనని డాక్ట ర్ శ్రీనివాసరావు చెపుతున్నారు. తనను 9618300450లో సంప్రదించవచ్చని చెప్పారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలి

*తిరుమలగిరి 09 ప్రభాతవార్త*



ఈ నెల 12న తుంగతుర్తిలో నిర్వహించే ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కృష్ణ ఫౌండేషన్ చైర్మెన్ కృష్ణవేణి ఇస్మాయిల్ అన్నారు. పేద మధ్య తరగతి గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందించడానికే కృష్ణవేణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అన్ని రకాల జబ్బులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తామని చెప్పారు. శుక్రవారం తిరుమలగిరి మండల కేంద్రంలో మెగా వైద్య శిబిరం కరపత్రాలను ఆవిష్కరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐజెయు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇస్మాయిల్, జిల్లా ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి కందుకూరి లక్ష్మయ్య, టియుడబ్ల్యూజె హెచ్-143 మండల అధ్యక్షులు సుధీర్, సభ్యులు అభిలాష్ తదితరులు ఉన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులు అందజేత

*శాలిగౌరారం 09 ప్రభాతవార్త*



ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డల కుటుంబాల్లో వెలుగు నింపాలనే సంకల్పంతో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ మామిడి తేజస్విని అన్నారు. శుక్రవారం ఎంపిడిఓ కార్యాలయంలో చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తున్నాయని అన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే సిఎం కెసిఆర్ ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. సిఎం కెసిఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ దేశానికే మార్గదర్శిగా మారారని కొనియాడారు. పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శాలిగౌరారం సర్పంచ్ బట్ట హరిత వీరబాబు, ఊట్కూరు సర్పంచ్ వేముల లింగయ్య, తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి, ఎంపిడిఓ లక్ష్మయ్య, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్తకు అండగా కాంగ్రెస్ పార్టీ

*జాజిరెడ్డిగూడెం 09 ప్రభాతవార్త*



ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు నాగరి గారి ప్రీతం అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు ఈద అన్వేష్ కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించి రూ.15 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు ధరూరు యోగనందచార్యులు, తుంగతుర్తి నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు మోరపాక సత్యం, ఎల్సోజు నరేష్, జిల్లా నాయకులు తిరుమల కిషన్‌రావు, మండల ఉపాధ్యక్షులు దాసరి సోమయ్య, జాజిరెడ్డిగూడెం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శిగ నసీర్‌గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు నర్సింగ కృష్ణమూర్తి, బైరబోయిన మహారాజ్, కమటం రాజు, మద్దెల రవి, దొనకొండ వెంకన్న, నెల్లుట్ల శేఖర్, నిమ్మల కుమార్, పసుల అశోక్ యాదవ్, కోడి కుమార్, మద్దెల వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# హామీలు అమలు చేయండి..ఉత్సవాలు జరుపుకోండి

*తిరుమలగిరి 09 ప్రభాతవార్త*



తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ ఇక్కడికి వచ్చినప్పుడు ఇచ్చిన హామీలను అమలు చేసి ఆ తర్వాత దశాబ్ది ఉత్సవాలు జరుపుకోవాలని వైఎస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తుంగతుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి ఏపూరి సోమన్న డిమాండ్ చేశారు. శుక్రవారం తిరుమలగిరిలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుమలగిరి మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తామని ఇంతవరకు చేయలేదని, బస్సు డిపో ఏమైందని ప్రశ్నించారు. పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు, దళితులకు మూడెకరాల భూమి, రైతులకు రుణమాఫీ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఉత్సవాలు జరుపుతున్నారని అన్నారు. ఉత్సవాలు దొరలకు బాధలు ప్రజలకు అని తెలిపారు. తిరుమలగిరిలో జరిగిన అభివృద్ధిపై చర్చకు పిలిస్తే మాట్లాడడానికి ఎప్పుడైన సిద్ధమేనని సవాల్ విసిరారు. తిరుమలగిరి మండలంలో దళిత బంధులో జరిగిన అవినీతి అక్రమాలపై దళితుల సొమ్ము వారికి చేరే వరకు ప్రశ్నిస్తూనే ఉంటామని చెప్పారు. దళిత బంధు కాజేసిన వారిపై అధికారులు విచారణ జరపాలని డిమాండ్ చేశారు. దళిత బంధులో జరిగిన అవినీతి అక్రమాలను ప్రశ్నించిన వారిని నా కొడుకులంటూ ఎమ్మెల్యే అనడం అహంకారానికి నిదర్శమన్నారు. మాదిగలకు ఎమ్మెల్యే క్షమాపణ చెప్పేంత వరకు ఉద్యమిస్తూనే ఉంటామన్నారు. ప్రశ్నించిన వారిపై దాడులు చేసిన ఎమ్మెల్యేకు ప్రజలు ఎన్నికల్లో సరైన బుద్ది చెప్పుతారని అన్నారు. తిరుమలగిరి మున్సిపాల్టీ ఏర్పడిన పనుల భారం తప్ప ప్రజలకు ఒరిగేది ఏమి లేదన్నారు. రానున్న ఎన్నికలలో స్థానికులకు స్థానికేతరులకు మధ్య పోటీ అని చెప్పారు. దశాబ్ది ఉత్సవాలు కాదు దండిగ ఉత్సవాల పేరుతో శతాబ్ది ఉత్సవాల వందల కోట్లు ప్రభుత్వం ఖర్చు చేస్తుందని చెప్పారు. ఎందరో అమరుల త్యాగాల ఫలితం తెలంగాణ ఏర్పడిందన్నారు. పూర్వం పాత తిరుమలగిరి మున్సిపాల్టీ ఆఫీస్ అక్కడి నుండి తీసివేయడం వల్ల తిరుమలగిరి కళ తప్పుతుందని అక్కడే నుండే మున్సిపాల్టీ ఆఫీసును కొనసాగించాలన్నారు. రైతు వేదికలలో రైతులతో వ్యవసాయ అధికారులు చర్చించి ఏ పంటలు వేసుకోవాలో అవగాహన కల్పించుకోవడానికి ఏర్పాటు చేసిన రైతు వేదికలు నేడు అసాంఘీక కార్యక్రమాలకు తప్ప రైతులకు ఉపయోగపడేవి లేవన్నారు. నామినేషన్ పత్రాలతో వచ్చిన కిషోర్‌కు వందల కోట్లు ఏలా వచ్చాయో చెప్పాలన్నారు. దళితులకు క్షమాపణ చెప్పేంత వరకు ఉద్యమాలు ఆగవని అన్నారు. తుంగతుర్తి నియోజరవర్గంలో 50 నుండి 60 వేల ఓట్లు మాదిగ మరియు ఉప కులాలు ఉన్నాయని మాదిగ సామాజిక వర్గానికి చెందిన నాకు అవకాశం కల్పించి నన్ను ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. తుంగతుర్తి అభివృద్ధి జరగాలంటే ఈ ప్రాంత వాసులనే గెలిపించాలని త్వరలో ప్రజలకు వైఎస్సార్ సిద్ధాంతాలు షర్మిలమ్మ ఆశయాల గురించి వివరిస్తామని చెప్పారు. ఈ ప్రాంతంలో ధనిక పేద ఎవరు ఇళ్లు నిర్మించుకున్న ఇంటి వద్దకే ఇసుక వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నేటి నుండి వైఎస్సార్ టిపి ఇంటింటా కార్యక్రమం జరగాల్సి ఉండగా వారం రోజుల తర్వాత నిర్వహిస్తామని ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరిని కలిసి వైఎస్సార్ టిపి సిద్దాంతాలు తెలియజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దున్నపోతుల చంద్రశేఖర్, పరమేష్, అక్బర్, మోహన్, దీలిప్, ప్రేమ్, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

*నూతనకల్ 09 ప్రభాతవార్త*

ఈ నెల 12న తుంగతుర్తి మండల కేంద్రంలోని శ్రీ విద్యాభారతి ఉన్నత పాఠశాల ఆవరణలో కృష్ణవేణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే మెగా హెల్త్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని కృష్ణవేణి ఫౌండేషన్ చైర్మెన్ ఎస్.కృష్ణవేణి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద విగ్రహానికి పూలమాల వేసి మెగా హెల్త్ క్యాంపుకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించి మాట్లాడారు. అపోలో స్పెక్ట్రా సౌజన్యంతో సాధారణ వైద్య సవలతో పాటు గుండెకు సంబంధించిన వాటిపై కూడా ఉచితంగా వైద్య సేవలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా గుండెకు సంబంధించిన 2డి ఈకో, ఈసిజి, ఆర్‌బిఎస్, బిపి చెక్ అప్ తదితర వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. హైదరాబాద్‌కు చెందిన అపోలో డాక్టర్లు మెగా హెల్త్ క్యాంపులో పాల్గొంటున్నారని కావున ఈ ఉచిత వైద్య సేవలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అందుకోసమే ఈ మెగా హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నామని అన్నారు. నియోజకవర్గ ప్రజలు ఆరోగ్యంగా



ఉండాలన్నదే తన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ ఉపాధ్యక్షులు ఇస్మాయిల్, జర్నలిస్టులు కళ్లెం శంభారెడ్డి, మారగాని రమేష్, సైదులు, పిట్టల మహేష్, మరికంటి నవీన్, రమేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలకు పరామర్శ

*నూతనకల్ 09 ప్రభాతవార్త*



మండల పరిధిలోని తాళ్లసింగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరబోయిన పర్వతాలు కుమారుడు సందీప్, మరికంటి సైదమ్మ ఇటీవల మృతి చెందడంతో ఆ కుటుంబాలను శుక్రవారం టిపిసిసి ఎస్‌సి సెల్ చైర్మెన్ నాగరిగారి ప్రీతం, డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ పరామర్శించి ఆర్థికసాయంగా పది వేల రూపాయలను ఆ కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్లెం కృష్ణారెడ్డి, తండు శ్రీను, బొడ్డుపెల్లి అంజయ్య, పసుల అశోక్ యాదవ్, బద్రి, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## వెలిశాలలో బడిబాట

*తిరుమలగిరి 09 ప్రభాతవార్త*

మండలంలోని వెలిశాల ప్రాథమిక పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు శుక్రవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. ప్రభుత్వం నుండి విద్యార్థులకు ఉదయం రాగిజావా అల్పహారాన్ని అందిస్తుందన్నారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు హైస్కూల్ విద్యార్థులకు ప్రభుత్వం నోట్ బుక్స్, పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ ఉచితంగా అందజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ప్రదానోపాధ్యాయులు శ్రావన్‌కుమార్, సోమయ్య, ఉపాధ్యాయులు మల్లయ్య, రామాంజనేయులు, దస్తగిరి, ఎల్లమ్మ, అనితకుమారి, ఉపేందర్, అటెండర్ యాకుబ్, అంగనివాడి ఉపాధ్యాయులు సురక్షిత, వీరమ్మ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# నీటి సంఘాల ఎన్నికలో రసభస

### ఎంతకు తేలని సమస్య పోలీసుల రంగప్రవేశం
### సమస్య తేలేవరకు రైస్ మిల్లుకు తాళం వేసిన పోలీసులు





**పెన్‌పహాడ్, జూన్ 9, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని అనంతారం, పొట్లపహాడ్, పెన్‌పహాడ్, గ్రామాలకు చెందిన రైతుల ఎల్24 లిఫ్ట్ ఇరిగేషన్ నీటి సంఘాల ఎన్నికలు రసభసగా మారాయి లిఫ్ట్ చైర్మన్ ఎన్నికల కోసం శుక్రవారం స్తానిక సర్పంచ్, మాజీ లిఫ్ట్ చైర్మన్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయగా అనంతరం గ్రామానికి చెందిన రైతులు రెండు వర్గాలుగా ఏర్పడి నీటి సంఘం చైర్మన్ ఎన్నిక జరగాలంటే ముందు వెంకటేశ్వర సొసైటీ రైస్ మిల్ నిర్వహణలో జరుగుతున్న అవకతవకలు తెల్పాలని రెండు వర్గాలుగా ఏర్పడిన రైతులు వాగ్వివాదానికి దిగి ఒకదశలో ఇరువర్గాలు తోపులాటకు దిగారు ఎంతకు సమస్య తెలకపోవడంతో స్థానిక ఎస్‌ఐలు వెంకట్‌రత్నం, జానకిరాములు, సిబ్బందితో విచ్చేసి రైతులను వారిచే ప్రయత్నం చేసిన్నప్పటికీ వారు వినకపోవడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విచారణ అధికారిగా చివ్వెంల ఎస్‌ఐ పి. విష్ణు రంగ ప్రవేశం చేసి స్తానిక సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు మామిడి వెంకటయ్య, మామిడి పరందాములు రైతులతో మాట్లాడి సొసైటీ రైస్ మిల్ సమస్య పరిష్కారం జరిగే వరకు మిల్లుకు తాళం వేసి తోపులాటకు పాల్పడిన ఇరువర్గాల వారిని సొసైటీ ఆవరణం నుండి బయటి వెళ్లాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌లో సమస్య పరిష్కరించుకోవాలని తెలిపారు. దీంతో నీటి సంఘాల ఎన్నికలు ఆగిపోయాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు మామిడి అంజయ్య, మామిడి వెంకటయ్య, మామిడి పరందాములు, చిట్టెపు నారాయణరెడ్డి, పొదిల నాగార్జున, దంతాల వెంకటేశ్వర్లు, శ్రీరాములు, మామిడి శ్రీనివాస్, జానిమియా, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం



**ఆలేరు, జూన్ 9, ప్రభాతవార్త:**
ఆలేరు పట్టణ కేంద్రంలో బీజేపీ పార్టీ ఓబిసి జిల్లా కార్యదర్శి తునికి దశరథ ఆధ్వర్యంలో దళితులకు 10 లక్షలు అని మోసం చేసి బీసీలకు 1 లక్ష రూపాయలు అని తక్కువ చేయడం బీసీలకు ప్రాధాన్యం లేకుండా పథకాన్ని ప్రవేశపెట్టి ఓట్లు గుంజాలని చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వానికి బీసీలందరూ ఏకమై తగిన గుణపాటం చెప్పాలని స్థానిక బస్టాండ్ ఆవరణ వద్ద కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ కార్యవర్గ సబ్యులు కమిటీకారి కృష్ణ, అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు బడుగు జహంగీర్, పట్టణ ప్రధాన కార్యదర్శి కటకం రాజు, జిల్లా నాయకులు తోట మల్లయ్య, పట్టణ ఉపాధ్యక్షులు ఎలగందుల రమేష్, చిక్క శ్రవణ్, కార్యదర్శి అయిలి సందీప్, నాయకులు కృష్ణ, ప్రశాంత్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలి



**నడిగూడెం, జూన్ 9 ప్రభాతవార్త**
ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వ ం ఎన్నో కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నందున పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంపుకు కృషి చేయాలని ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు అన్నారు. మండలంలోని చాకిరాల గ్రామంలో శుక్రవారం నిర్వహించిన బడిబాటలో ఆమె పాల్గొని మాట్లాడారు. అంతకు ముందు గ్రామ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన ఊరు - మన బడి కార్యక్రమంతో ప్రభుత వ పాఠశాలల్లో సౌకర్యాలు కలిగాయన్నారు. ప్రతి ఒక్కరు తమ పిల్లలను సర్కారు బడుల్లో చేర్పించాలన్నారు. ఇంగ్లీష్ మీడియంలో విద్య, ఉచితంగా పాఠ్య, నోట్ పుస్తకాలు, యూనిఫామ్, మద్యాహ న భోజనం కూడా అందజేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు, ఎస్ఎంసి సభ్యులు, ప్రజాప్రతినిధులు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాతాకుల వీరస్వామి, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రవీందర్, నందిగామ రామారావు, అంగన్‌వాడీ టీచర్లు మౌనిక, మోష, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదంలో పైపులు దగ్ధం



**నడిగూడెం, జూన్ 9 ప్రభాతవార్త**
వరి కొయ్యలకు నిప్పు పెట్టడంతో మంటలు వ్యాపించి వ్యవసాయ భూమిలో ఏర్పాటు చేసిన పివిసి పైపులు దగ్ధమైన సంఘటన మండలంలోని రామాపురం గ్రామంలో చోటుచేసుకుంది. గుర్తు తెలియని వ్యక్తులు వరి కొయ్యలకు నిప్పు పెట్టడంతో మంటలు తీవ్రంగా వ్యాపించాయి. అల్వాల రామారావు అనే రైతుకు చెందిన వ్యవసాయ భూమిలో ఏర్పాటు చేసిన పివిసి పైపులకు మంటలు అంటుకోవడంతో పైపులు పూర్తిగా దగ్ధమయ్యాయి. సుమారు రూ. 30 వేలు ఆస్తి నష్టం సంభవించినట్లు భాదితుడు పేర్కొన్నారు. అదే విధంగా ఈదా వెంకటరెడ్డి అనే రైతుకు చెందిన 10 మామిడి చెట్లు కూడా అగ్ని ప్రమాదంలో దగ్ధమయ్యాయి. వరి కొయ్యలకు నిప్పులు పెట్టకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో అగ్ని ప్రమాదాలు చోటుచేసుకుంటాయని పలువురు అంటున్నారు.

# ఆశ్రమానికి నిత్యావసర సరుకులు అందజేత



**మునగాల, జూన్ 9 ప్రభాతవార్త**
మండల పరిధిలోని ముకుందాపురం శివారులో గల ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో కోదాడ పట్టణానికి చెందిన ఎల్ఐసి డెవలప్‌మెంట్ ఆఫీసర్ బత్తుల ఆదినారాయణ తన పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం అశ్రమంలో ఉన్న వృద్దులు, మానసిక వికలాంగులకు నెల రోజులకు సరిపడా నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. సామాజిక కార్యకర్త వేమూరి సత్యనారాయణ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. దాతలంతా తమ తమ జీవితాల్లోని ముఖ్యమైన రోజుల సందర్భంగా వృద్దులు, అనాధల ఆకలిని తీర్చేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందజేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆదినారాయణ కుటుంబ సభ్యులు రాజేశ్వరి, భవ్యశ్రీ, శశాంక్, ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# కల్నల్ సంతోష్‌బాబు త్యాగం చిరస్మరణీయం



**కోదాడ రూరల్, జూన్ 9 ప్రభాతవార్త**
దేశం కోసం కల్నల్ సంతోష్‌బాబు చేసిన త్యాగాన్ని భవిష్యత్ తరాలకు తెలిసే విధంగా కోదాడలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని కోదాడ మాజీ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రధాన రహదారిపై వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంతోష్‌బాబు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ సరిహద్దుల్లో సైనికుల జీవితాల త్యాగ ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛగా బతుకుతున్నామన్నారు. దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు కల్నల్ సంతోష్‌బాబు అని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకుని వారి ఆశయాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావు, వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు బెలిదె భరత్‌కుమార్, ఉప్పల నవీన్, యాదా కిరణ్, భరత్‌చంద్ర, బండారు శ్రీనివాసరావు, సాయి, వెంపటి ప్రసాద్, రంజిత్, పయిడిమర్రి సతీష్, రామారావు, పోలిశెట్టి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనం దుర్వినియోగం

**కోదాడ టౌన్, జూన్ 9 ప్రభాతవార్త**
నీళ్లు, నిధులు, నియామకాల లక్ష్యంగా ప్రత్యేక తెలంగాణ కోసం అలుపెరగని పోరాటాలు చేసిన విద్యార్థులు, ఉద్యోగులు, ఉద్యమకారులను విస్మరించి కోట్లాది రూపాయలను దుర్వినియోగం చేస్తూ జరుపుతున్న దశాబ్ది ఉత్స వాలు దొంగలు దొంగలు ఊళ్లు పంచుకున్న చందంగా ఉన్నాయని, దీంతో ప్రజాధనం దుర్వినియోగం అవుతుందని సామాజిక ఉద్యమకారులు కొల్లు వెంకటేశ్వరరావు విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సిద్ధించినా ఈనగాచి నక్కల పాలైన చందంగా ప్రత్యేక రాష్ట్ర ఫలాలు ప్రజలకు అందని ద్రాక్షలుగా మారిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక రాష్ట్ర సాధనే లక్ష్యంగా ఎలాంటి స్వార్ధం లేకుండా నిస్వార్ధంగా పోరాడినా ఉద్యమకారులను రాష్ట్రం ఏర్పడిన తరువాత పాలకులు పట్టించుకోకపోవడం భాదాకరమన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఏనాడూ పాల్గొనని తెలంగాణ ద్రోహులు ఈనాడు ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా అధికారం చేపట్టి బోనాలు, బతుకమ్మలు మీకు, భోగభాగ్యాలు మాకు అన్న చందంగా దశాబ్ది ఉత్స వాలు జరుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక రాష్ట్ర ఫలాలు అందరికీ దక్కాలంటే ప్రజాకవి కాళోజి చెప్పినట్లు ప్రాంతేతరుడు తప్పు చేస్తే ప్రాంతం నుండి తన్ని తరుముదాం, ప్రాంతం వాడే తప్పు చేస్తే ప్రాంతంలోనే పాతరేద్దామని నినాదంతో ప్రజాస్వామిక తెలంగాణ కోసం పోరాడాల్సి న ఆసన్నమైందన్నారు.

# దేశానికే ఆదర్శంగా తెలంగాణ అభివృద్ధి సంక్షేమ పథకాలు: ఎమ్మెల్యే

**ఆలేరు, జూన్ 9, ప్రభాతవార్త:**
దేశానికే ఆదర్శంగా తెలంగాణ అబివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్స వాలు నియోజకవర్గ స్థాయి సంక్షేమ సంబరాలు స్థానిక దినేష్ గార్డెన్‌లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా రెండో విడత గొర్రెల పంపిణీ లబ్దిదారులకు పంపినీ చేశారు. అనంతరం వివిధ అధికారుల అద్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంకు ముఖ్యఅతిథిగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ సునీత యాదాద్రి బువనగిరి జిల్లా కలెక్టర్ పమేలా హాజరై, ఆసరా పించన్లు , కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్, రైతుబంధు, కేసీఆర్ కిట్టు, దళిత బందు, కులవృత్తులకు చేయుట, కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు లబ్దిదారులు వివరాలు నివేదికలు సమర్పించారు. అనంతరం అర్హులైన లబ్దిదారులు మాట్లాడుతూ గోలనుకొండ గ్రామవాసి వితంతు మహిళ భవాని ఆసరా పించన్ లబ్దిదారులు ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మాకు పెద్దన్నల వితంతు పించన్ ఇస్తున్నారని, గురుకుల విద్యాలయంలో విద్యను అభ్యసిస్తున్నారని కేసీఆర్ కు రుణపడి ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సి పల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, గుట్ట జెడ్‌పీటీసీ తోటకూరి అనురాద బీరయ్య, రాజాపేట ఎంపీపీ బాలమని, అధికారులు ఆలేరు తాసిల్దార్ రామకృష్ణ, మున్సి పల్ కమిషనర్ చక్రపాణి, జెడ్‌పీటీసీ పల్ల వెంకటరెడ్డి, జెడ్‌పీ చైర్మన్ కూడుదల నగేష్, నాయకులు పోరెడ్డి శ్రీనివాస్, పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్, ఎండీ ఫయాజ్, వస్పరి శివ, ఎస్‌కే మహమూద్ పాల్గొన్నారు.

# ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు ఏర్పాట్లు

## -జిల్లాలో 22 పరీక్షా కేంద్రాలు -పరీక్షలకు హాజరు కానున్న 8405 మంది విద్యార్థులు

ప్రభాతవార్త, సూర్యాపేట

జిల్లాలో ఇంటర్మీడియెట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఈ నెల 12 నుండి 20 వరకు పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు అధికారులు జిల్లాలో 22 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం, వృత్తి విద్యా కోర్సుల విద్యార్థులు 8405 మంది పరీక్షలు రాయనున్నారు. హాల్‌టిక్కెట్లు ఇంటర్ బోర్డు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. హాల్ టిక్కెట్‌లో తప్పులు ఉంటే ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్, జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారిని స ంప్రదించాలి. ఉదయం 9 గంటల నుండి మద్యాహ్నం 12 గంటల వరకు ప్రథమ సంవత్సరం పరీక్ష, మద్యాహ్నం 2:30 గంటల నుండి 5:30 గంటల వరకు ద్వితీయ సంవత్సరం పరీక్ష జరగనుంది. చీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్టుమెంటల్ ఆఫీసర్లు, ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్‌ల నియామకం పూర్తి అయిందని, శిక్షణ కూడా ఇచ్చినట్లు జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి జానపాటి కృష్ణయ్య తెలిపారు. ఇన్విజిలేటర్లను కూడా నియమించినట్లు పేర్కొన్నారు. ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరం రెగ్యులర్ కోర్సుల్లో 4615 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరంలో 2553 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. వృత్తి విద్యాకోర్సులు ప్రథమ సంవత్సరంలో 747 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరంలో 490 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. 2022-23 విద్యా సంవత్సరంలో సూర్యాపేట జిల్లాలో 59 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఫెయిలైన విద్యార్థులు మే నెలలో పరీక్ష ఫీజులు చెల్లించి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు రాసేందుకు సిద్ధమవుతున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయనున్నారు. నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రంలోకి అనుమతించరు. ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్షా కేంద్రంలోకి విద్యార్థులు తీసుకురాకూడదు. ఎండల దృష్ట్యా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షా కేంద్రాల్లో మంచి నీరు, విద్యుత్ సౌకర్యం కల్పించామన్నారు. వైద్య సిబ్బంది కూడా అందుబాటులో ఉంటారన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు కూడా అందుబాటులో ఉంచి విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున ్నట్లు, పరీక్షలు పకడ్బందీగా నిర్వహించనున్నట్లు డీఐఈవో కృష్ణయ్య తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షలు పూర్తి అయ్యాయి. ఈ నెల 5 నుండి 9 వరకు జిల్లా వ్యాప్తంగా ఆయా జూనియర్ కళాశాలల్లో ప్రాక్టికల్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయన్నారు. విదా ్యర్థుల ప్రాక్టికల్ మార్కులు కూడా ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్లు డీఐఈవో తెలిపారు. ఎలాంటి మాస్ కాపీయింగ్‌కు ఆస్కారం లేకుండా పరీక్షలు పకడ ్బందీగా నిర్వహించనున్నందున విద్యార్థులంతా మంచిగా చదువుకుని ఆత్మవిశ్వాసంతో ధైర్యంగా పరీక్షలు రాయాలని ఆయన అన్నారు. డీఈసీ సభ్యులు, ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందం ఎప్పటికప్పుడు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేయనున్నారు. కేంద్రాల్లో ఎలాంటి అవకతవకలు చోటుచేసుకున్నా అందుకు భాద్యులైన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఇదిలా ఉండగా జూనియర్ కళాశాలలు వేసవి సెలవుల అనంతరం జూన్ 1న పున:ప్రారంభమయ్యాయి. ఇంటర్ ప్రథమ సంవత్సరం అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతుంది. మే నెల 15న ఈ ప్రక్రియ ప్రారంభించారు. జిల్లాలో ఏడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. లెక్చరర్లు ఫ్లెక్సీలు, కరపత్రాలతో వారం రోజులుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థుల ఇళ్లకు వెళ్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చేరాలని కోరుతున్నారు. నాణ్యమైన విద్యనందించడంతో పాటు ఉచితంగా పుస్తకాల పంపిణీ, ఎంసెట్ కోచింగ్ కూడా ఇస్తున్నట్లు లెక్చరర్లు విద్యార్థులకు వివరిస్తున్నారు. ఇప్పటి వరకు జిల్లాలోని ఏడు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 120 మంది విద్యార్థులు చేరినట్లు డీఐఈవో కృష్ణయ్య తెలిపారు. కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంపుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం తరగతులు జరుగుతున్నాయి. ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్ల పెంపుకు ప్రిన్సిపాల్స్, లెక్చరర్లు ప్రచారం నిర్వహిస్తూ లక్ష్యసాధనకు కృషి చేస్తున్నారు.

# ఎస్సీ వర్గీకరణ సాధనకు ఛలో వలిగొండ

నకిరేకల్, జూన్ 9, ప్రభాతవార్త :

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత సాధనకై ఈనెల 11న యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో జరిగే ఎంఎస్పి, ఎమ్మార్పిఎస్ అనుబంధ సంఘాల ఉమ్మడి నల్లగొండ జిల్లా మహాసభను విజయవంతం చేయాలని ఎంఎస్పి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జి కందుకూరి సోమన్న మాదిగ మహాసభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. శుక్రవారం నకిరేకల్ మండల కేంద్రంలోని డా. బిఆర్.అంబేద్కర్ విగ్రహం దగ్గర ఎమ్మార్పిఎస్ నల్లగొండ జిల్లా ఇంచార్జి బోడ సునీల్ మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కరపత్ర ఆవిష్కరణకు హాజరై ఎంఎస్పి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జి కందుకూరి సోమన్న మాదిగ కరపత్రాన్ని ఆవిష్కరించి వారు మాట్లాడుతూ స్వతంత్ర చరిత్రలో తమ హక్కులను సాధించుకునే యుద్ధ భూమిలో పట్టు విడవకుండా రాజీ పడకుండా పోరాడుతున్న ఏకైక చరిత్రను మాదిగలు మాత్రమే నిర్మించుకుంటారని మాదిగల పోరాటంలో దాగివున్న ధర్మం, మాదిగల డిమాండ్‌లో ఉన్న న్యాయం, మాదిగ దండోరా నాయకత్వం అనుసరిస్తున్నటువంటి వ్యూహం వల్ల ఉద్యమం సజీవంగా నిలబడుతుందని ఈ సందర్భంగా లక్ష్యసాధన కూడా చేరువవుతుందని వారు అన్నారు. ఈనెల 11న వలిగొండ మండల కేంద్రంలో జరిగే ఉమ్మడి నల్లగొండ మహాసభకు ముఖ్య అతిథిగా ఎమ్మెస్పి, ఎమార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ అనేది డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయం రాజ్యాంగ ఫలాలుగా అందుతున్న ఎస్సీ రిజర్వేషన్లు ఎస్సీలలో ఉన్న అన్ని కులాలకు జనాబా ప్రాతిపధికన లభించాలి కానీ గత 75ఏళ్ళుగా రిజర్వేషన్లు అమలు జరిగిన తీరును పరిశీలిస్తే ఎస్సీలలో ఒక మాల సామాజిక వర్గమే రిజర్వేషన్లలో సింహభాగం పొంది అన్ని రంగాల్లో అభివృద్ధిలోకి రాగా మెజార్టీ జనాభా కలిగిన మాదిగ మరియు ఉపకులాలు రిజర్వేషన్లను అందుకోలేకపోయాయి. ఎస్సీ రిజర్వేషన్ల



వర్గీకరణ బిల్లు ఆమోదించే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని దేశ అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసిన తర్వాత కూడా వర్గీకరణ బిల్లుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుకూలమని చెప్పిన కేసిఆర్ ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉన్నారని వారు అన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎమ్మార్పిఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున వేలాది మంది తరలివచ్చి ఈనెల 11న జరిగే ఉమ్మడి నల్లగొండ జిల్లా మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి శంకర్ మాదిగ, ఎమ్మార్పిఎస్, ఎంఎస్పి నాయకులు వంగూరి ప్రసాద్ మాదిగ, కేతేపల్లి మండల అధ్యక్షులు పందిరి రమేష్ మాదిగ, కిన్నెర జానయ్య మాదిగ, శాలిగౌరారం మండల నాయకులు పోలేపాక దాస్ మాదిగ, జిల్లా లింగయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్లకు తీవ్ర గాయాలు

నకిరేకల్, జూన్ 9, ప్రభాతవార్త:

నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో జరుగుతున్న తెలంగాణ సంక్షేమ సంబురాలు కార్యక్రమంలో పాల్గొనటానికి వస్తున్న క్రమంలో ఘోర రోడ్డు ప్రమాదంలో అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్లు తీవ్రంగా గాయపడ్డారు. దీనికి పూర్తి బాధ్యత స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య వహించాలని నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ అన్నారు. శుక్రవారం తెలంగాణ తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ సంక్షేమ సంబురాలలో గొర్రెల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనటానికి అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్లు





ఆ ం టి సి బస్సులో వస్తున్న క్రమంలో నార్కెట్‌పల్లి మండలం ఎపి లింగోటం వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో కాళ్ళు విరిగి, చేతులు విరిగి, పక్కెటముకలు విరిగి తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి ఈ ప్రమాదం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని అన్నారు. ప్రభుత్వ తమ హంగు ఆర్బాటాల కోసం ప్రతి కార్యక్రమానికి అంగన్వాడీ టీచర్లను, ఆశావర్కర్లను వాడుకోవడం పరిపాటిగా మారింది. ఈ ప్రమాదంలో ఏమన్నా అయితే వారి కుటుంబాల పరిస్థితి ఎంది దీనికి ఎవరు బాధ్యులు వారిని బెదిరించి ఇలాంటి కార్యక్రమాలకు పిలిపించుకోవటం సమంజసమేనా అన్నారు. ఈ ప్రమదానికి స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పూర్తి బాధ్యత వహించి తీవ్రంగా గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించి ఎక్స్‌గ్రేషియ ప్రకటించి భయబ్రాంతులకు గురైన వారికి 6నెలలు జీతంతో కూడిన సెలవులు ప్రకటించాలని నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ డిమాండ్ చేశారు.

## సాహిత్య దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

ప్రభాతవార్త, సూర్యాపేట



జిల్లాలో సాహిత్య రంగానికి ఎంతో ప్రాధాన్యత ఉందని దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 11న స్థానిక సద్దుల చెరువు వద్ద సాయంత్రం 5 గంటలకు చేపట్టే సాహిత్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ కోరారు. కవులు, సాహితీవేత్తలు, కళాకారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ మేరకు అధికారులు కార్యక్రమ నిర్వహణకు ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు ఈ వేడుకల్లో పాల్గొనాలని కోరారు.

## చేపల పెంపకంలో ఆంధ్రాను అధిగమించాము

### మృగశిర కార్తె సంబురాల్లో మంత్రి జగదీష్‌రెడ్డి



ప్రభాతవార్త, సూర్యాపేట

మృగశిర కార్తె ప్రవేశంతో జిల్లాలో సంబురాలు జరుపుకున్నారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి సూర్యాపేట మండలం దాసాయిగూడెం చెరువు వద్ద శుక్రవారం మృగశిర కార్తె సంబరాల్లో పాల్గొన్నారు. మత్స్యకారులు చేపలు పడుతుండగా గమనించిన మంత్రి చెరువు వద్దకు వెళ్లి మత్స్యకారులు చేపలు పట్టడాన్ని ఆసక్తిగా తిలకించారు. కొర్రమీను చేపలను చేతిలో పట్టుకుని పరిశీలించారు. గతంలో చెరువులో నీరు లేక చేపలు పెంచలేదు. ప్రభుత్వ సహకారంతో చెరువులు, కుంటల్లో సైతం మత్స్య సంపద పెరిగి ఉపాధి దొరుకుతుందని మత ్స్యకారులు మంత్రికి వివరించారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ చేపల పెంపకంలో ఆంధ్రప్రదేశ్‌ను అధిగమించామన్నారు. తెలంగాణలో నీలి విప్లవం వచ్చిందనడానికి మత్స్య సంపదలో తెలంగాణ ప్రథమ స్థానానికి చేరుకోవడమే నిదర్శనమన్నారు. చెరువుల్లో పెరిగిన చేపల అభివృద్ధి తెలంగాణ అభివృద్ధికి సంకేతమన్నారు.

## కల్నల్ సంతోష్ బాబు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మున్సిపల్ చైర్‌పర్సన్

కోదాడ టౌన్, జూన్ 9 ప్రభాతవార్త

మహా వీరచక్ర కల్నల్ సంతోష్‌బాబు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తిపిరిశెట్టి సుశీల రాజు, వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్ జగిని ప్రసాద్, ఆర్యవైశ్య సంఘ నాయకులు గరిణె శ్రీధర్, వాసవి యూత్ క్లబ్ అధ్యక్షుడు బెలిదె భరత్‌కుమార్, ఐవోవి చైర్మన్ మధు, దొంగరి బాబు, బుడిగం కిరణ్, ఉప్పల నవీన్, యాదా కిరణ్, భరత్‌చంద్ర, బండారు శ్రీనివాసరావు, సాయి, వెంపటి ప్రసాద్, రంజిత్, పైడిమర్రి సతీష్, రామారావు, పోలిశెట్టి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## నరసింహ స్వామిని దర్శించుకున్న మంత్రి తలసాని

నకిరేకల్, జూన్ 9, ప్రభాతవార్త:



పాలెం గ్రామంలోని శ్రీ కూర్మగిరి సుందర లక్ష్మి నర్సింహ స్వామిని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ దర్శించుకున్నారు. పూజల అనంతరం వేద మంత్రాలతో పండితులు ఆశీర్వచనం చేశారు. మంత్రితో పాటు రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, కార్పొరేషన్ చైర్మన్‌లు సోమా భరత్‌కుమార్, బాలరాజు యాదవ్ పూజల్లో పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం

**కేతేపల్లి:** మత్స్యకారుల సంక్షేమమే భారతీయ జనతాపార్టీ లక్ష్యంగా మన దేశ ప్రధాని నరేంద్రమోడీ ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకాన్ని ప్రవేశపెట్టారని బిజెవైయం మండల అధ్యక్షులు జటంగి సైదులు యాదవ్ అన్నారు. మత్స్య సంపద యోజన పథకం ద్వారా కేంద్రం ఇస్తున్న నిధులను తానే ఇస్తున్నట్లుగా చెప్పుకోవడం ప్రభుత్వానికి రివాజుగా మారిందన్నారు. ఈ పథకం ద్వారా మత్స్యకారుల కుటుంబాలకు వలలు, మోటార్ సైకిల్, మొబైల్ ట్రాలీ ఆటో వాహనాలు, చేపట సంరక్షణ కిట్లు, చేప పిల్లలు పింపిణీ సభ్యులు ఇన్సూరెన్స్ సౌలభ్యత తదితర సంక్షేమాలను భారతీయ జనతాప్రభుత్వం అందిస్తుందన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

శాలిగౌరారం 09 ప్రభాతవార్త



పేదలకు వైద్య, విద్యా సేవలు అందించడంలో లయన్స్ క్లబ్ ముందంజలో ఉందని శాలిగౌరారం సర్పంచ్ బట్ట హరిత-వీరబాబు, ఎంపిటిసి జోగు సైదమ్మ-శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్వర్గీయ గురజాల అనంతరామ శర్మ కుమారుడు రిటైర్డ్ లెక్చరర్ గురజాల వెంకటేశ్వర్లు-రమాదేవి సహకారంతో నల్గొండ సంకల్ప మల్టీపుల్ స్పెషాలిటీ హాస్పటల్ వారు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని గ్రామపంచాయతీ వద్ద ప్రారంభించారు. దాదాపు 150 మంది రోగులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వ్యాధుల బారిన పడకుండా ప్రతి ఒక్కరూ పుష్టికరమైన ఆహారంతో పాటు స్వచ్ఛమైన గాలి, నీరు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రబంలో స్పెషలిస్ట్ డాక్టర్లు దిలీప్‌కుమార్, కరీం, షమోస, హాస్పటల్ ఇన్‌చార్జ్ రామ్, సింగిల్‌విండో వైస్ చైర్మెన్ చామల మహేందర్‌రెడ్డి, సిఈఓ నిమ్మల ఆంజనేయులు, క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు బుడిగె శ్రీనివాసులు, దునక వెంకన్న, సభ్యులు మారం వేణుగోపాల్‌రెడ్డి, రాడడుగు వెంకట్రామశర్మ, దామెర్ల శ్రీనివాస్, గుండ్ల రాంమూర్తి, చిర్రబోయిన శ్రీనివాస్, వావిలాల రామలింగయ్య శర్మ, వడ్లకొండ భిక్షం, కందుకూరి భీష్మాచారి, మురారిశెట్టి కరుణాకర్, యారాల పద్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరాన్ని జయప్రదం చేయండి

తుంగతుర్తి 09 ప్రభాతవార్త

ఈ నెల 12న మండల కేంద్రంలోని శ్రీ విద్యాభారతి ఉన్నత పాఠశాల ఆవరణలో కృష్ణవేణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే మెగా హెల్త్ క్యాంప్‌ను జయప్రదం చేయాలని కృష్ణవేణి ఫౌండేషన్ చైర్మెన్ ఎస్.కృష్ణవేణి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మెగా హెల్త్ క్యాంపుకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించి మాట్లాడారు. అపోలో స్పెక్ట్రా సౌజన్యంతో సాధారణ వైద్య సేవలతో పాటు గుండెకు సంబంధించిన వాటిపై కూడా ఉచితంగా వైద్య సేవలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా గుండెకు సంబంధించిన 2డి ఈకో, ఈసిజి, ఆర్‌బిఎస్, బిపి చెక్ అప్ తదితర వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. హైదరాబాద్‌కు చెందిన అపోలో డాక్టర్లు మెగా హెల్త్ క్యాంపులో పాల్గొంటున్నారని కావున ఈ ఉచిత వైద్య సేవలు ప్రతి ఒక్కరూ సద్వి నియోగం చేసుకోవాలని అన్నారు. ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అందుకోసమే ఈ మెగా హెల్త్ క్యాంప్ నిర్వ హిస్తున్నామని అన్నారు. నియోజకవర్గ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్నదే తన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ జర్నలిస్ట్ యూని యన్ జాతీయ ఉపాధ్యక్షులు ఇస్మాయిల్, జర్నలిస్టులు సోమన్న, సుభాష్, నజీర్, రామచంద్రు, ప్రదానోపాధ్యాయులు మల్లయ్య, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి : సెక్టోరియల్ అధికారి రాంబాబు

జాజిరెడ్డిగూడెం 09 ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని జిల్లా సెక్టోరియల్ అధికారి ఎర్రంశెట్టి రాంబాబు కోరారు. బడిబాట చివరి రోజు శుక్రవారం మండల పరిధిలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉచిత విద్యను అందించేందుకు అనేక పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ప్రభుత్వం అందించే పథకాలను ఉపయోగించుకోని పేద మధ్య తరగతి విద్యార్థులంతా ప్రభుత్వ పాఠశాలలో చేరి ఉన్నత స్థితికి చేరాలని కోరారు. గ్రామాల్లో విద్యార్థులు డ్రాపౌట్ కాకుండా పాఠశాల యజమాన్య కమిటీ, ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులకు నచ్చజెప్పి ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రదానోపాధ్యాయులు రవిందర్, రవిందర్‌రెడ్డి, హైస్కూల్ ఎస్ఎంసి చైర్మెన్ తండా లింగమూర్తిగౌడ్, ఉపాధ్యాయులు నర్సయ్య, స్నేహలత, కృష్ణయ్య, మాధవి, రెహనా బేగం, సైదులు, బింగి శ్రీనివాస్, శేఖర్, పిఈటి సైదులు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ దైవ చింతనను అలవర్చుకోవాలి : ఎమ్మెల్యే

నాగారం 09 ప్రభాతవార్త



ప్రతి ఒక్కరూ దైవ చింతనను అలవర్చుకోవాలని తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. శుక్రవారం నాగారం మండల పరిధిలోని పసునూరు గ్రామంలోని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయ పున:ప్రతిష్ట ఉత్సవాలకు హాజరై దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీలకతీతంగా దేవాలయాలు నిర్మంచుకోని పండుగను నిర్వహించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సమాజ సేవలో భాగస్వాములవుతూ దేవాలయాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, రైతు సమన్వయ సమితి జిల్లా కమిటీ సభ్యులు పొదిల రమేష్‌గౌడ్, సమన్వయ సమితి మండల కో ఆర్డినేటర్ గుండగాని అంబయ్యగౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కూరం వెంకన్న, సర్పంచ్ వేల్పుల సాలయ్య, నల్లగంటి మల్లయ్య, చిత్తలూరు వెంకన్న, ఉప సర్పంచ్ మల్లేపాక కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బిసిలకు బిసి బంధు ఇవ్వాలి

తిరుమలగిరి 09 ప్రభాతవార్త



జనాభాలో 50 శాతం పైగా ఉన్న బిసి కులాలకు దళిత బంధు మాదిరిగా బిసి బంధు అమలు చేయాలని తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ బిసి కులవృత్తులకు లక్ష రూపాయలు ఇచ్చి చేతులు దులుపకోవాలని ప్రభత్వం చూస్తుందని చెప్పారు. బిసి బంధు పథకం ప్రవేశపెట్టి ప్రతి బిసి కుటుంబానికి పది లక్షలు ఇవ్వాలని కోరారు. ఆలు లేదు సూలు లేదు కొడుకు పేరు సోమలింగం అనే సామెత మాదిరిగా కులవృత్తులకు లక్ష రూపాయల పథకం ప్రభుత్వం ప్రకటించగానే దళారులు జోలే పట్టుకోని అప్పుడే గడప గడపకు తిరగడం మొదలు పెట్టారని చెప్పారు. కులవృత్తుల పథకంలో గౌడ, యాదవ, ముదిరాజ్ పలు కులాలను విస్మరించారని బిసి కులాల వారికి పది లక్షల రూపాయల పథకం అందించేలా బిఆర్ఎస్ నాయకులు తమ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకరావాలని పిలుపునిచ్చారు.

## పంటకు మద్దతు ధర పెంచడంపై హర్షం

జాజిరెడ్డిగూడెం 09 ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం రైతులకు పండించిన పంటకు మద్దతు ధర పెంచడంపై బిజెపి తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. రైతులకు ఫసల్ భీమా యోజన ద్వారా పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లిస్తుందన్నారు. కిసాన్ సౌమ్య నిధి పథకం ద్వారా ప్రతి చిన్న సన్నకారు రైతుకు సంవత్సరానికి రూ.6000 అందజేస్తుందన్నారు. లక్ష కోట్ల రూపాయలతో సబ్సిడీపై ఎరువులు అందిస్తుందని మోడీ ప్రభుత్వం యూరియా కొరత తీర్చిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల వద్ద కొనుగోలు చేసిన వడ్ల డబ్బులు వెంటనే రైతు ఖాతాలో వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేడబోయిన యాదగిరి, దేశగాని నర్సయ్య, కూర శంకర్, కంజర్ల నరసింహారెడ్డి, మల్కాపురి చిరంజీవి, వేల్పుల బంగారురాజు, గాజుల మహేందర్, చిర్రబోయిన హనుమంతు, మల్లెపాక సాయిబాబా, నాగు వెంకన్న, వేల్పుల నరేష్, కడియం పవన్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యలక్ష్మి రెస్టారెంట్ పార్కింగ్ స్థలంపై విచారణ జరపాలి

హుజూర్‌నగర్ జూన్ 9 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ మున్సిపాల్టీపరిధిలో ఇందిరాసెంటర్ సమీపంలో గల రాజ్యలక్ష్మి రెస్టారెంట్ వెనుక భాగంలోఉన్నఖాళీ స్థలం మున్సిపాల్టీరోడ్డు అని దానిపై విచారణ చేపట్టాలని టిడిపి రాష్ట్ర నాయకులు సోమగాని నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో కమీషనర్‌కు వినతిపత్రం అందజేశారు. వినతి పత్రంలో పట్టణానికి చెందిన కల్వకొలను రామనాథం ప్రసాద్ అనే వ్యక్తి మున్సిపాల్టీ దారి స్థలంను ఆక్రమించారని, దానిని రెసా ్టరెంట్ స్థలంకు వాడుతున్నారని, సోషల్‌మీడియాలో వైరల్ అవుతుందని, ఆ స్థలంపై పూర్తి స్థాయిలో విచారణ జరపాలని కమీషనర్‌కు విజ్ఞప్తి చేశారు. అనంతరం పట్టణ తెలుగు దేశం ఆధ్వర్యంలో మున్సిపాల్టీ కమీషనర్‌కు శాలువాతో సన్మా నం చేశారు. ఈ కార్యక్రమంలోమేకల వెంకటేశ్వర్లు, అయిల వెంకన్నగౌడ్, దొంతగాని వెంకటేశ్వర్లు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా స్వామివారి కళ్యాణం

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 9 ప్రభాతవార్త



పట్టణంలోని మఠంపల్లి బైపాస్ రోడ్డులో ఉన్న శ్రీగోదా పద్మావతి సమేత కళ్యాణ వెంకటేశ్వరస్వామి దేవాలయం12వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శుక్రవారం వేదపండితుల ఆధ్వర్యంలో మంగళ వాయిద్యాల చప్పుళ్లతో ఆశేష భక్తజనుల నడుమ వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. పద్మావతి గోదా వెంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అలంకరించి పంచామృతాలతో అభిషేకాలు, ప్రత్యేక పూజలు, కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఆలయ కమిటి ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలోభక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కోదాడ మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార ్యక్రమంలో ఆలయ పాలకవర్గం అధ్యక్షులు దేవరం రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పశ్య నారాయణరెడ్డి, కోశాధికారి కృష్ణారెడ్డి, ప్రధానార్చకులు శ్రీ రంగం సతీష్‌కుమారచారు ్య లు, పవన్‌కుమారాచార్యులు, దామోదరా చార్యులు, భక్తులు పాల్గొన్నారు.

## మండలవాసులకు దక్కిన మిర్యాలగూడ మార్కెట్ కమిటి కీలక పదవులు

దామరచర్ల జూన్ 9 ప్రభాతవార్త



ఉమ్మడి జిల్లాలో పేరుగాంచిన మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటి కీలక పదవులైన చైర్మన్, వైస్ చైర్మన్ ౘదవులు దామరచర్ల మండలానికి చెందిన బిఆర్ఎస్ నాయకులను వరించాయి. 2001లో చైర్మన్ పదవి ఖాళీ అయినప్పటికీ పలు కారణాలతో చైర్మన్ ఎంపిక సంవత్సరంన్నరపాటు పెండింగ్‌లో ఉండిపోయింది. ఎట్టకేలకు ఎస్సీ రిజర్వేషన్ అయిన చైర్మన్ పదవికి దామరచర్ల మండలం కొ ండ్రపోల్ గ్రామానికి చెందిన బైరం బుచ్చయ్య (సంపత్) ఎన్నిక కాగా దామరచర్ల మండలకేంద్రానికి చెందిన సీనియర్ నాయకులు, రైతు సమన్వయసమితి జిల్లా నాయకులైన కుందూరు వీరకోటిరెడ్డి ఎన్నికయ్యారు. అనేక నాటకీయ పరిణామాల మద ్య రెండు పదవులు దామరచర్ల మండలానికే రావడంలో మండల నాయకులు, ఎమ్మెల్యే భాస్కర్‌రావు, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిల వద్దచక్రం తిప్పడంలో సఫలీకృతమైనట్లు సమాచారం. వారి ఎంపిక పట్ల మండలవ్యాప్తంగా బిఆర్ఎస్ శ్రేణులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. త్వరలోనే నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు సమాచారం.

## టిటిడిపి ఎస్సీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గద్దపాటి

*కట్టంగూర్, జూన్ 9 ప్రభాతవార్త*



తెలుగుదేశంపార్టీ తెలంగాణ విభాగం ఎస్.సి.సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మండలంలోని చెర్వుఅన్నారం గ్రామానికి చెందిన టిటిడిపి సీనియర్ నాయకులు గద్దపాటి వెంకటేశ్వర్లును నియమిస్తూ ఆపార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు శుక్రవారం టిడిపి కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈసందర్భంగా గద్దపాటి వెంకటేశ్వర్లు తనను నియమించిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుకు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నార లోకేష్‌కు, టిటిడిపి రాష్ట్ర శాఖ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్‌కు, బక్కని నరసింహులు, ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు పోలంపల్లి అశోక్, నన్నూరి నర్సిరెడ్డి, భువనగిరి పార్లమెంట్ అధ్యక్షులు కుందారపు కృష్ణమాచారి, యాతాకుల అంజయ్య, జక్కలి అయిలయ్య యాదవ్, నూకల శ్రీధర్‌రెడ్డి, నక్కా రాంభూపాల్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో టిటిడిపి బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

*డిండి, జూన్ 9 ప్రభాతవార్త*



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన సంఘటన డిండి మండలంలో చోటుచేసుకుంది. ఈప్రమాదానికి సంబంధించిన వివరాల ప్రకారం దాసరి నెమిలిపూర్ తండా గ్రామస్తులు చెరువుల పండుగకు హాజరై తిరిగి ఆటోలో వెళ్తుండగా ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో వడ్త్య పాండు(45) అక్కడికక్కడే మృతిచెందగా అందులో ప్రయాణిస్తున్న మరో ఇద్దరు మహిళలు గాయపడ్డారు. ఈమేరకు మృతుని భార్య బుజ్జి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ దేరంగుల సైదులు తెలిపారు.

## పాండునాయక్ కుటుంబానికి అండగా ఉంటాం

### రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియాను ప్రకటించిన సిఎం

### దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

*డిండి, జూన్ 8 ప్రభాతవార్త*



గురువారం జరిగిన చెరువుల పండుగ సందర్భంగా దేవరకొండ నియోజకవర్గం, దాసరి నెమిలిపూర్ గ్రామానికి చెందిన వడ్త్య పాండు నాయక్ ప్రమాదంలో మరణించడంపట్ల ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు సంతాపాన్ని ప్రకటించారు. వారి కుటుంబసభ్యులకు సీఎం తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే రవీంద్రకుమార్ అభ్యర్థన మేరకు వారి కుటుంబానికి ఐదు లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియాను సీఎం ప్రకటించారు. దేవరకొండ శాసనసభ్యులు రవీంద్రకుమార్, డిండి మండల భారాస అధ్యక్షులు, రైతు బంధు అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వరరావు గార్లు ప్రభుత్వ ఆసుపత్రిలో పాండు నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం : ఎమ్మెల్యే రవీంద్రకుమార్

*దేవరకొండ, 9జూన్, ప్రభాతవార్త:*



ప్రభుత్వ సంక్షేమ పథకాలు దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శుక్రవారం పట్టణంలోని సాయిరమ్య ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ సంక్షేమ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా హాజరై ప్రజల వద్దకే పాలన అంటూ వివిద మండలాలకు చెందిన 522మంది లబ్దిదారులకు రూ.5.22కోట్ల విలువగల షాదిముబారక్, కళ్యాణలక్ష్మి చెక్కులు, ఇండ్ల పట్టాలు, ఎస్సీ కార్పోరేషన్ చెక్కులు, కుల వృత్తులకు లక్షరూపాయల చెక్కులను కుర్చిలలో కూర్చున్న లబ్దిదారుల వద్దకు వెళ్లి ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలోకూడా ఇవ్వడంలేదని అన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అన్నారు. తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజల జీవితాలలో వెలుగులు నింపడం సంతోషకరమన్నారు. ఆర్డీవో గోపిరాం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వివిద మండలాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల్లో ఆంగ్లబోధన : ఎంఈఓ

*కట్టంగూర్, జూన్ 9 ప్రభాతవార్త*



ప్రభుత్వ పాఠశాలల్లోకూడా ఆంగ్లవిద్యాబోధన జరుగుతుందని, ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని మండల విద్యాధికారి మేక నాగయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం మండలకేంద్రంలోని అంబేద్కర్‌నగర్‌లో బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రతి ఇంటింటికి ర్యాలీగా తిరుగుతూ తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ అంబేద్కర్‌నగర్ ప్రాథమిక పాఠశాలలో దాతల సహకారంతో గత కొన్ని సంవత్సరాలుగా రాగిజావ విద్యార్థులకు అందించే కార్యక్రమం చేపట్టడం జరిగిందని, అది నేడు రాష్ట్రవ్యాప్తంగా అమలుకు నోచుకోవడంతో ఎంతో హర్షనీయమనాన్నరు. ఈ సందర్భంగా అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ టి.విజయ్ కుమార్‌ను, పాఠశాల విద్యాకమిటీని, ఉపాధ్యాయులను అభినందించారు. ఈకార్యక్రమంలో ఎస్ఎంసి సభ్యులు మేడి శంకర్, ప్రధానో పాధ్యాయురాలు నాయిని ఇందిరాదేవి, ఉపాధ్యాయురాలు స్వరూపారాణి, సిఆర్‌పి పోలగోని రవికుమార్, మేడి విద్యాసాగర్, పేరపాక రవి తదితరులు పాల్గొన్నారు.

## గీతా కార్మికులకు రుణాలు ఇవ్వాలని గీతా కార్మికులు తాటిచెట్టి ఎక్కి నిరసన

*కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :*

బీసీ కులాలకు ప్రభుత్వమిచ్చే లక్ష రూపాయల సబ్సిడీ రుణం గీతా కార్మికుల కూడా ప్రభుత్వం వర్తింప చేయాలని కోరుతూ మండల కేంద్రంలో శుక్రవారం గీతా కార్మికులు తాటిచెట్టి ఎక్కి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు గీతా కార్మికులు మాట్లాడుతూ ప్రస్తుతం కులవృత్తి అంతరించి పోతుందని ఎందరో గీతా కార్మికులు కులవృత్తి లేక రోడ్డు మీద పడ్డారు, తాడి చెట్ల మోగి పురుగు సోకి తాటిచెట్లు అంతరించి పోతున్నాయని విచారం వ్యక్తం చేశారు. గీతా కార్మికుల పిల్లలు చదువుకొని వృత్తిని పనిచేయ లేక ఏ పని దొరకి ఇబ్బంది పడుతున్నారు. అన్ని కులాలకు కుల వృత్తుల కోసం సభ్యులు ఇచ్చినట్టే మా గౌడ కులస్థులకు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ప్రస్తుతమిచ్చే రుణాలలో లక్ష రూపాయలు గౌడ కులస్థులకు ఇచ్చి ఆదుకోవాలని లేనిచో గీతా కార్మికులం ఏకమై ఉద్యమం చేయకతప్పదు అన్నారు. ఈ కార్యక్రమంలో గీతా కార్మికులు మెట్టురవి, పొట్యాల మొండయ్య, భూషనవేణ లక్ష్మయ్య, బొబ్బిలి రాజయ్య, కలవల రాజయ్య, బొబ్బిలి శ్రీనివాస్, నరసయ్య, కలువల శ్యామ్, నవీన్, వినయ్, సాగర్ తదితరులు ఉన్నారు.

## భోజనం ప్యాకెట్లు, పండ్లు, దుస్తువుల పంపిణీ

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



జడ్పిటిసి కందుల సంధ్యారాణి జన్మదినం సందర్భంగా రామగుండం నియోజక వర్గంలోని పలు ప్రాంతాలలో స్వచ్ఛ సేవా కార్యక్రమాలు, అన్నదానాలు, రోగులకు పండ్లు, దుస్తువులు పంపిణీ చేశారు. రామగుండం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దాదాపు 200 మంది పేషంట్లకు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ఆర్గనైజేషన్ ద్వారా పండ్లు పంపిణీ చేసి, రోడ్లపై కాలం వెల్లదీస్తున్న నిరుపేద నిస్సహాయకులకు సేవా కార్యక్రమంలో భాగంగా అన్నదానం నిర్వహించారు. శివాజీనగర్‌లో నివసిస్తూ డయాలసిస్ భారీన పడిన వ్యక్తికి 25 కిలోల రైస్ బ్యాగ్‌తోపాటు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. రామగుండంలోని తబితా ఆశ్రమంలోని పిల్లలకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గడప శ్రీకాంత్, బూడిద హర్ష, రేణికుంట్ల నరేందర్, వెంకటేష్, నరేష్, సంతోష్, శ్రావణ్, బబ్లూ, ప్రశాంత్, చాణిక్య తదితరులున్నారు.

## అర్హులైన బిసి కులవృత్తుల వారికి లక్ష రూపాయలు అందిస్తాం

### - ఎంపిపి శరత్ రావు - సంక్షేమ ఉత్సవాల్లో కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కుల పంపిణీ

*ముస్తాబాద్, ప్రభాతవార్త.*



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సంక్షేమ ఉత్సవాలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమానికి ఎంపిపి జనగామ శరత్ రావు ముస్తాబాద్ మండల లబ్ధిదారులు 32 మందికి కల్యాణ లక్ష్మి, ఇరువురికి షాదిముబారక్ చెక్కులను పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడారు. సంక్షమ్త్ర పథకాల్లో దేశంలోనే అగ్రగామిగా విరాజిల్లుతున్న తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన బిసి కులవృత్తిదారులకు ఒక లక్ష రూపాయలు బ్యాంక్ లింకేజీ లేకుండా నేరుగా లబ్ధిదారులకు అందించనున్నామని, సంక్షేమ ఉత్సవంలో భాగంగా లాంఛనంగా ప్రారంభించామని, త్వరలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి లక్ష రూపాయలు అందిస్తామని, ఈ నెల 20వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో టేస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, జడ్పిటిసి గుండం నర్సయ్య, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, పడిగే ఆంజనేయులు, తాడేపు ఎల్లం, కొండ శ్రీనివాస్ గౌడ్, గాండ్ల సుమతి, మండల ప్రజాప్రతినిధులు, మండల స్థాయి, జిల్లా స్థాయి అధికారులు తదితరులున్నారు.

## నెంబర్ ప్లేట్ లేని ట్రాక్టర్లపై చీటింగ్ కేసు నమోదు చేస్తాం

*ముస్తాబాద్, ప్రభాతవార్త.*

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు ఎస్ఐ వెంకటేశ్వర్లు మండలంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. నెంబర్ ప్లేట్ లేకుండా, రిజిస్ట్రేషన్ నెంబర్ లేకుండా రోడ్లపై తిరుగుతున్న ట్రాక్టర్లు ఆపి నెంబర్లను రాపించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ నెంబర్ లేకుండా నెంబర్ ప్లేట్లు లేకుండా, నెంబర్ ప్లేట్ కనపడకుండా వంచినా, నెంబర్లు కనబడకుండా చేసి రోడ్లపైకి ట్రాక్టర్ గానీ, ట్రాక్టర్ ట్రాలీలు గానీ వచ్చినట్లయితే చీటింగ్ కేసు నమోదుర చేస్తామని హెచ్చరించారు.

# గ్రూప్ I ప్రిలిమినరీ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

**జిల్లా ఎస్పి కె. అపూర్వరావు**

**పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు**

**నల్లగొండ జిల్లాలో మొత్తం 51పరీక్షా కేంద్రాలలో**

**16095 మంది అభ్యర్థులు రాయనున్న పరీక్షా**



**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వహించే గ్రూప్ 1 ప్రలిమినరీ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయనున్నట్లు జిల్లా ఎస్పి తెలిపారు. జిల్లాపోలీస్ కార్యాయంలో పోలీస్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు నిర్వహించాలని సూచించారు. మొత్తం జిల్లాలో 51 పరీక్షా కేంద్రాలలో 16095 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని వీరికి పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తుగా ఒక అడీషనల్ యస్పి ముగ్గురు డియస్పిలు, 25 మంది సిఐలు, 45 ఎస్ఐలు, 170 మంది కానిస్టేబుల్‌లు బందోబస్తు నిర్వహించనున్నారని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తెలంగాణరాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఇచ్చిన నియమాలు, చూచనలు పాటిస్తూ పరీక్షకు సిద్ధం కావాలని కోరారు. పరీక్షా కేంద్రంలోకి బ్యాగులు, సెల్‌ఫోన్‌లు, వాచ్‌లు, క్యాలిక్యూలేటర్స్,తదితర ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకరావద్దని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జీరాక్స్ సెంటర్స్, ఇంటర్‌నెట్ సెంటర్స్ అన్ని మూసి వేయాలని పరీక్ష సెంటర్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొబేషనరీ ఐపిఎస్ శేషాద్రినిరెడ్డి, అడిషనల్ ఎస్పి కెఆర్‌కె ప్రసాద్‌రావు, డిఎస్పిలు నరసింహారెడ్డి, నాగేశ్వర్‌రావు, వెంకటగిరి, రమేష్,సిఐలు,యస్.ఐలు పాల్గొన్నారు.

## పాల్వాయి గోవర్ధన్‌రెడ్డికి ఘన నివాళి

చౌటుప్పల్, జూన్ 9 ప్రభాతవార్త

స్వర్గీయ రాజ్యసభ సభ్యులు పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి 6వ వర్ధంతి వేడుకలను శుక్రవారం స్థానిక రాజీవ్ స్మారక భవన్‌లో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయన ఈ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహాగౌడ్, కేతరాజు అచ్చయ్య, కళ్లెం దయాకర్‌రెడ్డి, ఊదరి శ్యామ్, పందుల రాజేష్, కొనసం భాస్కర్‌రెడ్డి, మాదని గోపాల్, బొజ్జ బుచ్చయ్య, షేక్ అబ్బాస్, ఊదరి సురేష్, దేశగోని మల్లేశం, ఎండి.హాసీం, బడేసాబ్, ఎ.లింగస్వామి, ఎండి.గౌస్ ఖాన్, రాజశేఖర్, ఎర్ర శంకర్, రాంబాబు, ఎజాస్ తదితరులున్నారు. అదే విధంగా మైనార్టీ సెల్ కో-ఆర్డినేటర్ ఎస్‌కె.జానీబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన గోవర్ధన్‌రెడ్డి వర్ధంతి వేడుకల్లో బోయ రామచంద్రం, బడేసాబ్, ఆరీఫ్, షరీఫ్, సామకూర రాజయ్య, ఆవుల ఏసు, లింగస్వామి, దయాకర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, నల్ల నరేందర్‌రెడ్డి, లింగస్వామి తదితరులున్నారు.



## రెండవ విడత గొర్రెల యూనిట్ల పంపిణీ

హుజూర్‌నగర్‌రూరల్ జూన్ 9 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత వ్ం యాదవ, గొల్ల, కురుమ సోదరులను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ముఖ్యమం త్రికెసిఆర్ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండవ విడత గొర్రెల పంపిణీ యూనిట్ల కార్యక్రమంలో భాగంగా శుక్రవారంఎమ్మెల్యే సైదిరెడ్డి మండలంలోని లక్కవరం గ్రామానికి చెందిన లబ్దిదారులకు గొర్రెలయూనిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సైదిరెడ్డి మాట్లాడుతూ అని న్ వర్గాలవారు అభివృద్ధి చెందే దిశగా గొల్ల కురుమల కోసం ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీ కార్యక్రమం ద్వారా లబ్ది పొందినవారు ఆ గొర్రెల ద్వారా ఆర్థిక సంపదను వృద్ధి చెంది ంచాలన్నారు. ఈ సందర్భంగా గొర్రెల యూనిట్లు పొందిన యాదవ సోదరులు పూర్తి సంతోష ం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, బిఆర్ ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు ముడెం గోపిరెడ్డి, ఎంపిపి గూ డెపు శ్రీనివాస్, సర్పంచ్ గుండెపంగు సౌజన్య నరేష్, ఎంపిటిసి రణపంగు కాశమ్మ సర్వయ్య, పశువైద్యాధికారు లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే కోసమే సిఎం రిలీఫ్ ఫండ్

మఠంపల్లి జూన్ 9 ప్రభాతవార్త



పేదల సంక్షేమం కోసం సిఎం రిలీఫ్‌ఫండ్ ఎంతో దోహదపడుతుందని హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం హుజూర్ నగర్ క్యాంప్ కార్యాలయంలో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు అందజేశారు. మండలంలోని చౌటపల్లి గ్రామానికి చెందిన కాసర్ల రంగయ్య ఇటీవల అనారోగ్యానికి గురికావడంతోసిఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోవడంతో మంజూరైన రూ.లక్ష చెక్కును ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదలకు ముఖ్య మం త్రి సహాయనిధి ఒక సంజీవినిలాంటిదని, పేదలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని, వివిధ కారణాలతో అనారోగ్యంపాలైన వారికి ఈ ఫండ్ ఎంతో దోహద పడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, కుమ్మరికుంట్ల వెంకట నారాయణ, కొండల్‌రెడ్డి, కడియాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి

### శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి జూన్ 9 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శుక్రవారం ప్రత్యే క పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించు కొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు,కార్య నిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయా చార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మీ పథకం పేదింటి ఆడపడుచులకు వరం

బీబీనగర్, జూన్ 9 ప్రభాతవార్త



పేదింటి ఆడ పడుచులకు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబాకర్ పథకం వరం లాంటిదని వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి అన్నారు. భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సహకారంతో కల్యాణ లక్ష్మీ పథకం కింద మంజూరు అయిన చెక్కులు, ఎమ్మెల్యే సొంత నిధులతో సమకూర్చిన పట్టు వస్త్రాలను ఆయన శుక్రవారం లబ్ ్దదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ చీర ఐలయ్య, మండల ప్రచార కార్యదర్శి పంజాల రమేష్‌గౌడ్ తదితరులున్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

సంస్థాన్‌నారాయణపురం, జూన్ 9 ప్రభాతవార్త



పేద ప్రజలకు ఆపద సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి వరప్రసాదమని శాసన మండలి సభ్యులు గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. నారాయణపురం మండలం వెంకంబావితండాకు చెందిన కరంటోతు మోహన్ నాయక్ కుమార్తెకు వైద్య ఖర్చుల నిమిత్తం మండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డి సహకారంతో మంజూరు అయిన రూ.3 లక్షల ఎల్‌ఓసి చెక్కును శుక్రవారం బాదిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, బిఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుత్తా ప్రేమ్‌చందర్‌రెడ్డి, గ్రామశాఖ అద్యక్షులు వద్య శంకర్, కరంటోతు హాతీరామ్ తదితరులున్నారు.

## చౌటుప్పల్‌లో మంత్రి శ్రీనివాస్ యాదవ్‌కు ఘన స్వాగతం

చౌటుప్పల్, జూన్ 9 ప్రభాతవార్త



రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు నకిరేకల్‌కు వెళ్తున్న రాష్ట్ర పశు సంవర్ధక శాఖా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, గొర్రెల మేకల ఫెడరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్‌లకు శుక్రవారం చౌటుప్పల్‌లో యాదవ సంఘం ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శాలువాలు, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు గుండెబోయిన అయోధ్య యాదవ్, జిల్లా కురుమ సంఘం కోశాధికారి చిన్నం బాలరాజు, కౌన్సిలర్ ఆలె నాగరాజు, యాదవ హక్కుల పోరాట సమితి ఉపాధ్యఓఉలు చిలుకల శ్రీనివాస్, నల్ల పర్వతాలు, నారి బాలరాజు, గుండెబోయిన సత్యనారాయణ తదితరులున్నారు.

# సంక్షేమ రంగంలో తెలంగాణ రాష్ట్రం నెంబర్‌వన్

## తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం





నిడమనూరు, జూన్ 9 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి ముఖ్యమంత్రి కెసిఆర్ కట్టుబడి అకుంఠిత దీక్షతో కృషి చేస్తున్నారని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్‌లు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన సంక్షేమ దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ అగ్రభాగాన నిలిచిందని ప్రజాసంక్షేమమే ధ్యేయంగా రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజారంజక పాలన అందిస్తున్నామన్నారు. నేడు తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నారు. తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. తెలంగాణలో రైతుబంధు, దళిత బంధు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, గృహాలు, పారిశ్రామిక రంగాలకు నిరంతర విద్యుత్ సరఫరా, రైతాంగానికి ఉచితంగా విద్యుత్ సరఫరా అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కు దక్కుతుందన్నారు. గత పాలకుల పాలనలో విద్యుత్ రంగం అస్తవ్యస్తంగా తయారైందన్నారు. కడుపులో పడిన బిడ్డ నుండి వృద్ధాప్య పెన్షన్ వరకు సంక్షేమ పథకాలను ర్భ్బుపుదిద్ది ముందుకు తీసుకెళ్తున్న వ్యక్తి కెసిఆర్ అన్నారు. పక్క రాష్ట్రాల్లో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో భూగర్భ జలాలు పెంచుతూ విద్యుత్ ఉత్పత్తిని పెంచిన ఘనత కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ బెదిరింపులను సైతం లెక్క చేయకుండా సీఎం కెసిఆర్ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా 11 మంది బీసీ కులవృత్తుల లబ్దిదారులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున చెక్కులను అందజేశారు. కులాంతర వివాహాలు చేసుకున్న ముగ్గురికి రూ. 2.50 లక్షల చొప్పున చెక్కులను అందజేశారు. 24 మంది గొల్ల, కురుములకు రెండవ విడత గొర్రెల పంపిణీ, 130 మంది కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు, 81 మంది లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు, 19 మంది లబ్దిదారులకు ఎస్సీ కార్పోరేషన్ ద్వారా ఒక్కొక్కరికి రూ. 50 వేల చొప్పున రూ. 9.50 లక్షలు విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్, జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మాజీ ఆప్కాబ్ చైర్మన్ ఎడవెల్లి విజయేందర్‌రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ విరిగినేని అంజయ్య, ఎంపిపి బొల్లం జయమ్మ, జడ్పీటీసి నందికొండ రామేశ్వరి, మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, జవాజి వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షుడు తాటి సత్యపాల్, కూరాకుల వెంకటేశ్వర్లు, బహునూతుల నరేందర్, జటావత్ రవినాయక్, పిడిగం నాగయ్య, పిడి రాజ్‌కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కామెర్ల జానయ్య, మాజీ ఎంపిపి ధూళిపాల రామచంద్రయ్య, మాచర్ల దాసు, మాధ ధనలక్ష్మి, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కౌన్సిలర్లు, గ్రామశాఖ అధ్యక్షులు, వార్డు మెంబర్లు, తహసీల్దార్ ప్రమీల, ఎంపీడీవో ప్రమోద్‌కుమార్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా, రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

సూర్యాపేట రూరల్, జూన్ 9 ప్రభాతవార్త




జూలై 4, 5 తేదీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో జరిగే పివైఎల్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కునుకుంట్ల సైదులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో జరిగిన ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ఈ నెల 22న సూర్యాపేట పట్టణంలో జరిగే పివైఎల్ 8వ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న నిరుద్యోగ యువజన వ్యతిరేక విధానాలపై ఉద్యమించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ది చెప్పాలని, రాబోయే ఎన్నికల్లో నిరుద్యోగులు, యువకులు సంఘటితమై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలన్నారు. నిరుద్యోగ, యువకులకు న్యాయం చేసే ప్రభుత్వాలను ఎన్నుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లగొండ నాగయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రవి, గిరిబాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి



సూర్యాపేట టౌన్, జూన్ 9 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 14న నిర్వహించే వైద్య ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోట చలం పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా పరిధిలోని సూపర్‌వైజర్లు, పల్లె దవాఖానా వైద్యాధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయచన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలు, పల్లె దవాఖానాల్లో వైద్య ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా నాలుగు నియోజకవర్గాల్లో నలుగురు ప్రత్యేక అధికారులను నియమించి అన్ని శాఖల సమన్వయంతో వైద్య ఆరోగ్య దినోత్సవ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలియజేశారు. అన్ని గ్రామాల్లో సహజ ప్రసవాలపై అవగాహన పెంచాలన్నారు. తల్లి పిల్ల ఆరోగ్యం పట్ల మరింత శ్రద్ధ వహించాలన్నారు. ప్రభుత్వ ఆరోగ్య పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ప్రజలు పల్లె దవాఖానాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కీటక జనిత వ్యాధుల నియంత్రణ అధికారి డాక్టర్ సాహితి, జిల్లా అసంక్రమిత వ్యాధుల నియంత్రణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ నాజియా, భాస్కర్‌రాజు, సైదులు, సాంబశివరావు పాల్గొన్నారు.

# అభివృద్ధిపై చర్చకు సిద్ధమా..

## ఎంపి ఉత్తమ్‌కు సవాల్ విసిరిన ఎమ్మెల్యే సైదిరెడ్డి

- నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా
- దశాబ్ది ఉత్సవాలలో ఎమ్మెల్యే సైదిరెడ్డి

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 9 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ అంటేనే అవినీతికి కేరాఫ్ అడ్రస్ అని కాంగ్రెస్ హయాంలో నియోజకవర్గం ఎంత అభివృద్ధి జరిగిందో.. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నిధులు ఎన్ని తెచ్చి నియోజకవర్గాన్ని ఎంత అభివృద్ధి చేశానో తెలుసుకునేందుకు బహిరంగ చర ్చకు సిద్ధమా అని ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ఎమ్మెలే ్య శానంపూడి సైదిరెడ్డి సవాల్ విసిరారు. శు క్రవారం పట్టణంలోని గడ్డిరెడ్డి ఫంక్షన్‌హాల్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ సంక్షేమ సంబరాలలో షాదీముబారక్, కళ్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే సైదిరెడ్డి లబ్దిదారులకు అందజేశారు. అనంతర ం ఆయన మాట్లాడుతూ మూడు సంవత్సరాల కాలంలో హుజూర్‌నగర్ నియోజకవర్గస్థాయిలో రూ.3,500 కోట్లతో అభివృద్ధి పనులతో ముందుకు సాగుతుందన్నారు. సిఎం కెసిఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. కళ్యాణలక్ష్మి,





షాదిముబారక్ చెక్కుల పంపిణీ పూర్తిస్థాయిలో పారదర్శకంగానడుస్తున్న పథకాలతో ప్రతి నిరుపేద ఇంటిలో వెలుగులు నింపుతున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఎప్పుడు ఓట్లు, సీట్లే తప్ప ప్రజా సంక్షేమం గురించి వారికి అవసరం లేదన్నారు. వారి కుటుంబీలకు సీట్లు ఇప్పించుకోవడం తప్ప ప్రజలకు ఏం చేద్దామనే ప్రణాళిక వారికి ఉండదన్నారు. కాంగ్రెస్, బిజెపి పాలిస్తున్న రాష్ట్రాలలోఎక్కడా 24 గంటల కరెంట్, రైతులకు నిరంతర విద్యుత్ అందించడం లేదన్నారు. రైతు సంక్షేమం సిఎం కెసిఆర్‌తోనే సాధ్యమని.. బిఆర్ఎస్ పాలన అంటే ప్రజా సంక్షేమ పాలన అని, దేశవ్యాప్తంగా అడుగడుగునా బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. అనంతరం 595 మంది లబ్దిదారులకు రూ.5కోట్ల 95లక్షల 69వేల 6ల విలువ గల కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సూర్యాపేటకు పర్యాటక శోభ

## షికారు బోటును ప్రారంభించిన మంత్రి జగదీష్‌రెడ్డి

ప్రభాతవార్త, సూర్యాపేట

సూర్యాపేటకు పర్యాటక శోభ సంతరించుకుందని, మినీ ట్యాంక్ బండ్‌గా రూపాంతరం చెందిన సద్దుల చెరువులో షికారు బోటును శుక్రవారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సద్దుల చెరువును అంతర్జాతీయ స్థాయిలో పర్యాటక కేంద్రంగా రూపాంతరం చెందడానికి తొలి అడుగు పడిందన్నారు. శుభకార్యాలు జరుపుకునేందుకు వీలుగా త్వరలో మినీ క్రుయిజ్ షిప్ ఫైబర్ జెట్‌లను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, ఎస్పీ రాజేంద్రప్రసాద్, అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్, మున్సిపల్



కమీషనర్ రామానుజులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అందించే పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ యంపిపి, జెడ్పిటిసి చేతుల మీదుగా ప్రధానోపాధ్యాయులకు అందజేత




కేతేపల్లి , జూన్ 9, ప్రభాతవార్త:
కేతేపల్లి మండలంలో ఈ విద్యా సంవత్సరానికిగాను ప్రభుత్వం అందించే పాఠ్యపుస్తకాలను మరియు యూనిఫామ్స్ అన్ని పాఠశాలలకు ఎంపిపి మరియు జెడ్పిటిసిల చేతుల మీదుగా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేయనైనది. సోమవారం జూన్ 12 నుండి పాఠశాలలు పున: ప్రారంభం అవుతున్నాయి. కావున ఆరోజే పాఠశాలలకు వచ్చిన విద్యార్థులందరికి పుస్తకాలు, యూనిఫామ్స్ స్థానిక ప్రజాప్రతినిధులును ఆహ్వానించి ఎస్ఎంసి చైర్మన్, సర్పంచ్, యంపిటిసి మొదలగువారిని వారి చేతుల మీదుగా అందించాలని ప్రధానోపాధ్యాయులందరికి సూచించనైనది. బడిబాట కార్యక్రమంలో అందరు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తిరిగి ప్రభుత్వ పాఠశాలలో అందించే సౌకర్యాలను పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్, యండియం. మన ఊరు మన బడి ద్వారా మౌలిక సౌకర్యాల కల్పన, ఆంగ్ల మాధ్యమం విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామాలలో ప్రజలందరికి తెలియజేసి పాఠశాలలో సంఖ్య పెంచుకొనే ప్రయత్నం ప్రతి ఒక్కరు చేయాలని, ఖాళీగా ఉన్న స్థానాలలో విద్యా వాలంటీర్లను నియామకం చేయాలని ఎంపిపి సూచించారు. ఈకార్యక్రమంలో మండల విద్యాధికారి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సిఆర్పిలు పాల్గొన్నారు.

## ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలల ఫీజుల దోపిడిని అరికట్టాలి



సూర్యాపేట రూరల్, జూన్ 9 ప్రభాతవార్త
జిల్లాలో అనుమతి లేకుండా నిర్వహిసు _న్న ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలలను సీజ్ చేయాలని పిడిఎస్‌యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తూ అనుమతి లేకుండా నిర్వహిస్తున్నా చర్యలు తీసుకోకుండా విద్యాశాఖ అధికారులు చోద్యం చూస్తున్నారని అన్నారు. టాలెంట్, కాన్సెప్ట్, టెక్నో తదితర ఆకర్షణీయమైన పేర్లతో మోసం చేస్తున్నారన్నారు. నర్సరీ నుండే ఐఐటి, జేఈఈ, మెయిన్స్ తదితర పేర్లతో విచ్చలవిడిగా ధనార్జనే ధ్యేయంగా విద్యా వ్యాపారం చేస్తున్నాని ధ్వజమెత్తారు. విద్యా సంవత్సరం ప్రారంభం కాక ముందే అడ్మిషన్ ఫీజు, పుస్తకాలు, యూనిఫాం పేర మరో రకంగా దోపిడికి పాల్పడుతున్నారన్నారు. పాఠశాలలకు హాస్టల్స్ అనుమతి లేకుండా నిర్వహిస్తున్నారన్నారు. ప్రభుత్వ నిబంధనలరు విరుద్దంగా నడుస్తున్న జిల్లా కేంద్రంలోని శ్లోక, చైతన్య, నారాయణ తదితర ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలల ఫీజుల దోపిడిని అరికట్టి అనుమతి లేకుండా నిర్వహిస్తున్న వాటిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షుడు గోపి, సింహాద్రి, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన భేష్

### -తెలంగాణ సంక్షేమ పథకాలను క్లుప్తంగా వివరించిన ప్రభుత్వ విఫ్ సునీత, ఎమ్మెల్సీ





యాదగిరిగుట్ట ప్రభాతవార్త:
ముఖ్యమంత్రి కేసీఆర్, తెలంగాణ రాష్ట్ర వైద్యా, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ఆదేశాలను సారం శుక్రవారం మహారాష్ట్ర సర్పంచ్‌లు, రైతుల బృందానికి ఆలేరు నియోజకవర్గంలో లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట నిర్మాణం అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అందిస్తున్న సంక్షేమ ఫలాలను, అభివృద్ధి పనులను ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డిలు మహారాష్ట్ర బృందానికి కుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా మహారాష్ట్ర రైతులు మాట్లాడుతూ.. మా మహారాష్ట్రలో పంటలకు నీరు లేక ఏడారిగా మారడంతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే తెలంగాణ రాష్ట్రంలో ప్రాజెక్టులు నిర్మించుకొని రైతన్నల గోస తీర్చారు. కేసీఆర్ మహారాష్ట్రకు చెందిన రైతుల బృందం, సర్పంచుల బృందం పర్యటించి పలు అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించింది. అలాగే దళితబంధు, దళితలలందరికి 10 లఒలు 18వేల మందికి ఇచ్చి కేసీఆర్ దేవుడయ్యాడన్నారు. మా రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం పట్టించుకోవడం లేదు కానీ తెంగాణలో ప్రాజెక్టుల నిర్మాణంతో మూడు పంటలు దేశంలో ఎక్కడలేని విధంగా సిఎం కేసీఆర్ నిర్మాణం చేపట్టారని అన్నారు. ఇక్కడి రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 24 గంటల కరెంట్ ఇవ్వడం రైతులకు వరమని, మవద్ద రాత్రిపూట మాత్రమే కరెంట్ ఇస్తుందని అన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటుందని, మా మహారాష్ట్రలో పత్తి పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు ఇంట్లో పెట్టుకోవడం బాధాకరమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఇంటికి నల్ల ద్వారా స్వచ్ఛమైన తాగుడు అందించడం చాలా అద్భుతం అని మహారాష్ట్ర రైతులు తెలిపారు. కానీ మా మహారాష్ట్ర రాష్ట్రంలో త్రాగడానికి నీళ్ల లేక చాలా దూరం వెళ్లి, నీరును త్రాగడానికి సేకరిస్తున్నామని బాధను వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి అద్భుతం అన్నారు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర సర్పంచ్ పరిషత్ ముంబై, ప్రెసిడెంట్ దత్త కక్డే, బాలా సనాబ్, వికాస్ జాదవ్, గణేష్ పాటిల్, సుష్మ దేశ్లే మార్కెట్ డైరెక్టర్, అతుల్ చౌదరి, పర్వీన్ కిరొడకర్, కళ్యాణి పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో నేడు సుపరిపాలన దినోత్సవం

భువనగిరి, ప్రభాతవార్త :




తెలంగాణ రాష్ట్రావతరణ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10 గంటలకు సుపరిపాలన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. శుక్రవారం అదికారులతో సుపరిపాలన దినోత్సవం ఏర్పాట్లను ఆమె సమీక్షించారు. సుపరిపాలన దినోత్సవ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, జిల్ల అధికారులు పాల్గొంటారని తెలిపారు. తెలంగాణ సాధించిన తరువాత ఏర్పడిన కొత్త జిల్లాలు, డివిజన్‌లు, మండలాల గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీల ఏర్పాటు ద్వారా ప్రజల ముంగిట్లోకి పరిపాలన రావడమే గాక సులభతరంగా పర్యవేక్షిస్తున్న విషయాలను తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు అధికారి ధీపక్‌ధీవారీ, జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ డీ.శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సీ.హెచ్.కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సునంద, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎం.నాగేశ్వరచారి, తదితర అధికారులు పాల్గొన్నారు.

## దత్తాయిపల్లిలో సర్పంచ్ నూతన గృహప్రవేశం

తుర్కపల్లి, ప్రభాతవార్త :



తుర్కపల్లి మండలం దత్తాయిపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ వెన్నకూచి రామ్మోహన్ శర్మ శుక్రవారం నూతన గృహ ప్రవేశం చేశారు. ఈ సందర్భంగా ఉదయం గణపతి హోమం, పుణ్యాహవచనం, ఛండీ హోమం, రుద్రహోమం, శ్రీసత్యనారాయణస్వామి వ్రతం, పూర్ణాహుతి, కార్యక్రమాలను వేద బ్రాహ్మణులు నరసింహాశర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెన్నకూచి మురళీధర్‌శర్మ, రాజేష్‌శర్మ, వంశీశర్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ

అడ్డగూడూరు, ప్రభాతవార్త :



మండలం కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా కళ్యాణ లక్ష్మీ లబ్దిదారులకు చెక్కుల పంపిణీ నిర్వహించారు. 63 లబ్ధిదారులకు ఆయా గ్రామాల సర్పంచ్‌ల చేతులమీదుగా కళ్యాణలక్ష్మీ చక్కుల పంపిణీ చేశారు. ఆడపిల్ల పెళ్ళిళ్ళు చేసే కుటుంబాలకు భారం కాకుండా ప్రభుత్వ సంక్షేమ పథకంలో భాగంగా కుల, మతాలకు అతీతంగా రూ.1,00,116లను అందిస్తూ కుటుంబ పెద్దగా బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎంపీపీ దర్శనాల అంజయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటుగా తహసిల్దార్ దశరథ నాయక్, ఎంపీడీవో చంద్రమౌళి, జడ్పీటీసీ శ్రీరాముల జ్యోతి, అయోధ్య, ఆర్ఐ శ్రీనివాసరెడ్డి, సర్పంచ్‌లు పరమేష్‌గౌడ్, నారగోని అంజయ్యగౌడ్, జోజి, బాలయ్య, బీఆర్ఎస్ మండల నాయకులు మెట్టు భాస్కర్‌రెడ్డి, మందుల కిరణ్, బాలెంల నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు అండగా భవిత కేంద్రాలు

చిట్యాల, జూన్ 9 ప్రభాతవార్త

సమాజంలో వేసే ప్రతి అడుగుకూ అంగ వైకల్యం అడ్డు కారాదని, మనోస్థైర్యంతో ముందుకెళ్లాలనే యోచనతో దివ్యాంగులకు భవిత కేంద్రాలు శిక్షణనందిస్తున్నాయని వీటిని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి కూకుట్ల నర్సింహ అన్నారు. చిట్యాల మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రత్యేక అవసరాలు కలిగిన ఐదేళ్ల పైబడి 18 ఏళ్లలోపు పిల్లలకు సమగ్ర శిక్ష ద్వారా భవిత కేంద్రాల్లో స్పీచ్ థెరపీ, ఫిజియోథెరపీ తదితర అంశాల్లో మెళకువలు నేర్పుతున్నట్లు చెప్పారు. పుట్టుకతో, చిన్న వయస్సులో వైకల్యం ఏర్పడి ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి కూడా ఈ కేంద్రాలు భరోసానిస్తున్నాయన్నారు. దివ్యాంగుల తల్లిదండ్రులు ఇబ్బందులు పడకుండా పిల్లలను భవిత కేంద్రాలలో చేర్పిస్తే సామన్యుల్లాగే మెలిగేలా ఈ



కేంద్రాల్లో తీర్చిదిద్దుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భవిత కేంద్రం ప్రత్యేక ఉపాధ్యాయులు బోయ శ్రీనివాసులు, ఆవుల గీత, సిఆర్‌పిలు జాన్‌కిషోర్, జయకాంత్, సరిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో కార్పోరేట్ విద్య

## - సర్పంచ్ మాగంటి మాధవి

నేరేడుచర్లటౌన్ జూన్ 9 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా కార్పోరేట్ విద్య అందుతుందని దిరిశించర్ల గ్రామసర్పంచ్ మాగంటి మాధవి సైదులు అన్నారు. శుక్రవారం గ్రామంలో కొనసాగుతున్న బడిబాట కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు- మన బడి కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తుందన్నారు. ఉచిత విద్యతోపాటు పుస్తకాలు, దుస్తులు, మధ్యాహ్న భోజనం అందిస్తున్నారని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించి వేల రూపాయలు ఫీజులు చెల్లించకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. అనంతరం 10వ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు రూ.5వేలు నగదు బహుమతి, మెమోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో



ఎస్ఎంసి సభ్యులు కుంటిగొర్ల సైదులు, మాగంటి సైదులు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, విజయ్‌కుమార్, యాదగిరి, వెంకటకృష్ణ,శంకర్, సైదులు, సతీష్, శ్రీను తదితరులున్నారు.

# మత్స్యరంగంలో ఉపాధి అవకాశాలు

చిట్యాల, జూన్ 9 ప్రభాతవార్త



రానున్న రెండు, మూడు సంవత్సరాల్లో మత్స్యరంగంలో అనేక మార్పులు జరగబోతున్నాయని, ఈ రంగంలో పది లక్షల మందికి ఉపాధి అవకాశాలు రాబోతున్నాయని తెలంగాణ ఫిషరీస్ కార్పోరేషన్ చైర్మన్ పిట్టల రవీందర్ అన్నారు. చిట్యాలలోని రైతు వేదిక భవనంలో శుక్రవారం ఏరాప్టు చేసిన తెలంగాణ ముదిరాజ్ మత్స్యకారుల సంఘం సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరైనారు. నూతన సాంకేతిక పద్ధతులను అలవర్చుకుని మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని సూచించారు. ఈటెల వెంకటేశం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆకుల వెంకన్న, కావలి ఆంజనేయులు, రాముల రామలింగం, బోయ నరసింహ, భయ్యా రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా

నాంపల్లి, జూన్ 9 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన పగడాల లింగయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మునుగోడు నియోజకవర్గ ఇంచార్జి జక్కలి ఐలయ్యయాదవ్, నాంపల్లి టిడిపి మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లింగయ్య మాట్లాడుఎతూ పార్టీ అభివృద్ధే లక్ష్యంగా టిడిపికి పూర్వ వైభవం తీసుకువస్తానని, పేదలకు అండగా ఉండే పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్యయాదవ్, బిసి సెల్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపతి సతీష్లకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోగుదాల పార్వతమ్మ, దానబోయిన నరేష్, మేకల యాదగిరి, మహేష్, మంగి, దానబోయినర వెంకన్న, సురేష్, అచ్చయ్య, సుదనబోయిన శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి వర్ధంతి

మర్రిగూడ, జూన్ 9 ప్రభాతవార్త



మునుగోడు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి 6వ వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పార్టీలోని రెండు వర్గాలు వేర్వేరుగా వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో మండల పార్టీ అధ్యక్షుడు ముద్దం నర్సింహగౌడ్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. చౌరస్తాలో పాల్వాయి స్రవంతిరెడ్డి వర్గీయులు గోవర్ధన్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నక్క తిరుపతయ్య, ఉపాధ్యక్షులు సుధాకర్‌రావు, ప్రధాన కార్యదర్శి సిద్దాపురం జంగయ్య, మాధవన్, కృష్ణయ్య, బండ యాదయ్య, పగిళ్ల యాదయ్య, కోశాధికారి కొట్టం శ్రీనివాస్, సిరపంగి శ్రీనివాస్, ఎర్నేని అనిత, అలెగ్జాండర్, వివిధ గ్రామాల శాఖ అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి వర్ధంతి వేడుకలు

చండూరు,9జూన్,ప్రభాతవార్త:



చండూరు మున్సిపల్ కేంద్రంలో గల చౌరస్తాలోఉన్న పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి విగ్రహం వద్ద ఆయన 6వ వర్ధంతి వేడుకలు శుక్రవారం మునుగోడు నియోజకవర్గం ఇన్చార్జ్ పాల్వాయి స్రవంతి ఆధ్వర్యంఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యేగా,మంత్రిగా ఆయన చేసిన సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో మాజి మార్కెట్‌చైర్మన్ బురుకుల భిక్షం,మాజి సర్పంచ్ కోడి గిరిబాబు,మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డేపల్లి బాస్కర్, కౌన్సిలర్ మంచుకొండ కీర్తి సంజయ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పన్నాల లింగయ్య యాదవ్, పన్నాల శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గాదేవి సన్నిధిన సహస్ర నామపారాయణములు

మేళ్ళచెరువు జూన్ 9 ప్రభాతవార్త

స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో శుక్రవారం సందర్భంగా లలితా సహస్రనామ పారాయణములు, దురా సహస్రనామపారాయణములు, విష్ణుసహస్ర ఎమపారాయణములు, కుంకుమార్చనలు, అభిషేకములు, భజనలు, గుడిసేవలు,హారతులు, విశేష అర్చనలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వాల్య మృతి బాధాకరం

చందంపేట,9జూన్,ప్రభాతవార్త:



చందంపేట మండలం సంద్యతండాకు చెందిన జర్పుల వాల్య మృతి బాధాకరం అని దేవరకొండ ఎమ్మెల్యే, ,నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం సంధ్యతండాలో మృతుడి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ వాల్యమృతి పార్టీకి తీరని లోటని అన్నారు. ఎమ్మెల్యే వెంట రైతుబంధు అధ్యక్షుడు రాజినేని వెంకటేశ్వర్‌రావు, గోసుల అనంతగిరి,స్థానిక సర్పంచ్ జర్పుల లోక్యనాయక్, సోమ్లా నాయక్, బొడ్డుపల్లి కృష్ణ , తదితరులు పాల్గొన్నారు.

# సమాజ హితమే లక్ష్యంగా ఫౌండేషన్ సేవలు

త్రిపురారం,9జూన్,ప్రభాతవార్త:

మానవసేవే మాధవ సేవగా భావించే లక్ష్యంతో ఎలాంటి ప్రతిఫలాపేక్షలేకుండా,నిస్వార్థంగా సమాజ హితంకోసం ఆపన్నులకు అభయహస్తం అందించడమే బుసిరెడ్డి ఫౌండేషన్ లక్ష్యమని ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు.మండల కేంద్రంతో పాటు నీలాయి గూడెం,డొంక తండా, మర్రిగూడ,హర్యతండా సత్యనారాయణపురం తదితర గ్రామాలలోని అభాగ్యులు, అనారోగ్యులకు ఆర్థికసాయం,నిత్యావసర సరుకులుపంపిణి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫౌండేషన్ సేవలు నియోజకవర్గ వ్యాప్తంగా విస్తరించి ఉన్నాయని,అందులో పనిచేసేందుకు సేవాభావం గల యువత నిస్వార్థంగా, నిజాయితీతో పనిచేస్తుందని, అందుకు అందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మూర్తి భారత్‌రెడ్డి,ధన్‌సింగ్ నాయక్, అనుముల అనంతరెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, వేగుళ్లశ్రీను,సూరారెడ్డి, గోళ్ల అజయ్‌వర్మ, కోటిరెడ్డి,గోపు శ్యాంసుందర్‌రెడ్డి, నాగయ్య, గందే సైదులు, నగేష్, ధర్మారెడ్డి,రవినాయక్,జయరాం నాయక్,కిషన్ నాయక్, పాల్గొన్నారు.



# దశ దిన కర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే నోముల భగత్



హాలియా, ప్రభాతవార్త. జూన్ 9:

అనుముల మండలం చల్మారెడ్డిగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రావుల శ్రీనివాస్‌యాదవ్ మాతృమూర్తి దశ దిన కర్మలో శుక్రవారం ఎమ్మెల్యే నోముల భగత్ పాల్గొన్నారు. ఈసందర్భంగా అమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి అమె అత్మకు శాంతిచేకూరాలని ప్రార్ధించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కట్టెబోయిన గురవయ్యాయాదవ్, పెద్దబోయిన శ్రీనివాస్‌యాదవ్, గుండెబోయిన కోటేష్‌యాదవ్, కూరాకుల వెంకటేశ్వర్లు, నడ్డి బాలరాజుయాదవ్, రావిళ్ల చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# దశ దిన కర్మలో పాల్గొన్న మాజీ సీఎల్‌పీ నేత జానా

హాలియా, ప్రభాతవార్త. జూన్ 9:



అనుముల మండలం చల్మారెడ్డిగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రావుల శ్రీనివాస్‌యాదవ్ మాతృమూర్తి దశ దిన కర్మలో శుక్రవారం మాజీ సీఎల్‌పీ నేత కుందూరు జానారెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా అమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి అమె అత్మకు శాంతిచేకూరాలని ప్రార్ధించారు. కార్యక్రమంలో మాజీ జెడ్‌పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, రాష్ట్ర యువ నాయకులు కుందూరు జైవీర్‌రెడ్డి, కాకునూరి నారాయణగౌడ్, తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, గౌని రాజారమేష్‌యాదవ్, చింతల చంద్రారెడ్డి, బైకానీ లక్ష్మయ్యయాదవ్, మట్టారెడ్డి, వెంపటి శ్రీనివాస్, పొదిల కృష్ణ, సపావత్ పాండునాయక్, బ్రహ్మారెడ్డి, కుందూరు రాజేందర్‌రెడ్డి, రిక్కల సుధాకర్‌రెడ్డి, పగడాల నాగరాజు, కోట నాగిరెడ్డి, తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, రాంమూర్తియాదవ్ కుమారులు కోటేష్‌యాదవ్, నగేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాలి



హాలియా, ప్రభాతవార్త. జూన్ 9:

ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుంటేనే భవిష్యత్‌లో పేదవావారికి విద్య అందుతుందని హాలియా మున్సిపాలిటీ 6వ వార్డు కౌన్సిలర్ గౌని సుధారాణిరాజారమేష్, సూపర్‌వైజర్ రమాదేవిలు అన్నారు. శుక్రవారం హాలియా-1, అనుములతండా, పేరూరు, అలీనగర్, హాలియా-6 అంగన్‌వాడీ కేంద్రంల అధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలో 2, 3 సంవత్సరాల పైన పిల్లల నమోదు చేయడం కోసం ర్యాలీ నిర్వహించి ప్రీ స్కూల్ ప్రాముఖ్యతను అనగా అట పాటలతో విద్య నేర్పించడం వల్ల పిల్లలు మానసిక, శారీరక, సాంఘీక అభివృద్ధికి ఎంతో తోడ్పడుతుందని తెలిపారు. 2,3 సంవత్సరాల పైన పిల్లలను అంగన్‌వాడీలో చేర్పించాలని విద్యతో పాటు ఉదయం ఉడికించిన గుడ్లు, మధ్యాహ్నం భోజనం, 3 గంటలకు మురుకులను ఇస్తారని దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణారెడ్డి, స్కూల్ టీచర్స్ రాంమూర్తి, గంగనాచారి, దుర్గయ్య, సుందరయ్య, గోవింద్, అంగన్‌వాడీ టీచర్స్ వజ్రమ్మ, కల్పన, నర్మద, విజయ, ఏడబ్ల్యూహెచ్ శంకరమ్మ, పిల్లలు, మహిళలు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ప్రజా గర్జన సభను విజయవంతం చేయాలి

చిలుకూరు, జూన్ 9 ప్రభాతవార్త ;



ఈ నెల 11న కొత్తగూడెంలో జరిగే సిపిఐ ప్రజా గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు కొరారు. శుక్రవారం మండలకేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో సిపిఐ ప్రజా గర్జన గోడ పత్రికను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్రంలో సింగరేణి ప్రైవేటికరణ, కాంట్రాక్టికరణకు వ్యతీరేఖంగా బయ్యారం ఉక్కుకర్మాగారం, గిరిజన విశ్వవిద్యాలయం లాంటి ఉన్నత విద్యాసంస్థలను ఏర్పాట్ చేయాలని కేంద్ర ప్రభుత్వ సంస్థలైన బ్యాంకులు,ఎల్ఐసిరైల్వే టెలికామ్, విమాన సంస్థలు,రక్షణ రంగాలను ప్రైవేటి కరణ చేయవద్దని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్‌నాయకులు దొడ్డా నారాయణరావు, సిపిఐ కార్యదర్శులు ఎస్‌కె సాయబెల్లి, చిలువేరు ఆంజనేయులు, కస్తూరి సత్యం, కట్టెకోల నాగేశ్వరావు, ఎస్‌కె మౌలానా, ముత్తారెడ్డి దొడ్డా నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంబురాలు కాదు.... ప్రజల ఘెస సంబురాలుః బీఎస్‌పీ



హాలియా, ప్రభాతవార్త. జూన్ 9:

తెలంగాణ సంక్షేమ సంబురాలు కావు.... తెలంగాణ ప్రజల ఘెస సంబురాలని బహుజన సమాజ్ పార్టీ నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అదిమల్ల వెంకటేశ్ అన్నారు. శుక్రవారం హాలియాలోని అర్‌అండ్‌బి అతిధి గృహంలో నియోజకవర్గ అధ్యక్షులు తంగేళ్ల సత్యనారాయణరాజు అధయక్షతన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ 9 సంవత్సరాల పరిపాలనలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల వారికి కేటాయించిన బడ్జెట్‌ను బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు వివరిస్తారా అని ప్రశ్నించారు. గురుకుల పాఠశాల భవనాలకి కేటాయించిన బడ్జెట్ మీ వర్గాల వారికి టెండర్స్ రాలేదని రద్దు చేసిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. కేటాయించిన సంక్షేమ బడ్జెట్‌పై బహిరంగ చర్చకు మేము సిద్దం.... బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సిద్ధమా అన్నారు. బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న మోసాలను బీఎస్‌పీ పార్టీ ప్రశ్నిస్తూనే ఉంటుందన్నారు. కార్యక్రమంలో నియోజకగరన ప్రెసిడెంట్ బత్తుల ప్రసాద్, నియోజకవర్గ జనరల్ సెక్రటరీ ముదిగొండ వెంకటేశ్వర్లు, కుక్కమూడి ముత్యాలు, ఏర్పుల నాగరాజు, వల్కి సుధాకర్, అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహించాలి

చిట్యాల, జూన్ 9 ప్రభాతవార్త




అన్ని వసతులు, అర్హులైన ఉపాధ్యాయులు కలిగిన ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థులు తల్లిదండ్రులను ప్రోత్సహించాలని జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోగికార్ మాధవి అన్నారు. ఈ నెల 3వ తేదీ నుండి చేపట్టిన బడిబాట బడిబాట ఉత్సవాలు శుక్రవారం ముగిశాయి. ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయడం ఓసం తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని అందుకు విద్యార్థులు తల్లిదండ్రులు భాగస్వాములు కావాలని ప్రభుత ్వ పాఠశాలలో విద్యార్థులను అధిక సంఖ్యలో చేర్చాలని కోరారు. బడిబాట కార్యక్రమం సందర్భంగా పట్టణంలోని ఇంటింటికి వెళ్లి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎరుకలను వృత్తి ప్రోత్సాహక పథకం జాబితాలో చేర్చాలి



చిట్యాల, జూన్ 9 ప్రభాతవార్త

ఎరుకలను కులవృత్తిదారులుగా గుర్తించి ప్రభుత్వం ప్రవేశపెట్టిన కులవృత్తుల ప్రోత్సాహక పథకంలో చేర్చాలని ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో పలు గ్రామాల్లో వేల సంఖ్యలో ఉన్న ఎరుకలకు చిట్యాలలో ఎరుకుల బాలుర గురుకుల విద్యాలయాలన్ని, నకిరేకల్‌లో ఎరుకల విద్యార్థినిల గురుకుల విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని, ప్రతి ఎరుకల కాలనీలో విధిగా ఏకలవ్య స్మారక భవనాలను ఏర్పాటు చేయాలని కోరారు. డబుల్ బెడ్‌రూమ్‌ల కేటాయింపులో ఎరుకలకు 10 శాతం రిజర్వేషన్ ద్వారా ఇండ్లను కేటాయించి ఇవా ్వలన్నారు. అర్హులైన వారందరికీ వారి స్వంత ఇంటి స్థలంలో రూ. 3 లక్షలు కాకుండా రూ. 5 లక్షలు ఇచ్చి ఇండ్లు నిర్మించాలన్నారు. కోనేటి యాదయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కోనేటి నాంచారయ్య, కోనేటి రాములు, బండమీది సైదులు, బిజిలి నాగమణి, కోనేటి పార్వతమ్మ, కోనేటి యశోద, కోనేటి సత్తమ్మ, మానుపాటి పరమేష్, కూరాకుల యాదయ్య, కోనేటి కృష్ణయ్య, కోనేటి రవి, రుద్రాక్షి రామదాసు, ఉంగ్రాతి శ్రవణ్, నిమ్మచెట్టు చిరంజీవి, బుడ్డ లింగస్వామి, మానుపాటి శంకర్, కోనేటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమంలో ముందున్న గీతన్నలకు అన్యాయం

నల్లబెల్లి, జూన్ 9, ప్రభాతవార్త

తెలంగాణ ఏర్పాటు ఉద్యమంలో తమకంటూ తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా ముందుండి ఉద్యమించిన గీతన్నలకు అన్యాయం జరిగిందని మోకు దెబ్బ మండల అధ్యక్షుడు పెరుమాండ్ల రాజ్‌కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసిఆర్ గౌడ కులస్తులను అవమానపరిచిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కులవృత్తులను ప్రోత్సహించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అందజేసే లక్ష రూపాయల ఆర్థిక సహాయంకు సంబందించిన జాబితాలో గౌడ కులస్తులను చేర్చకపోవడం యావత్ గౌడన్నలను అవమానపర్చడమే అని ఆయన దుయ్యబట్టారు. గౌడ కులస్తులు బీసీలు కారా..? ఎందుకు ఈ జాబితాలో ప్రభుత్వం చేర్చలేదని సూటి ప్రశ్న వేశారు. ప్రభుత్వం కుల గజ్జితో కులాలను విడదీసి కొన్ని కులాలను అవహేలన చేస్తూ రాజకీయ పబ్బం గడుపుతుందన్నారు. కులవృత్తిదారులకు ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమని అందులో గౌడ కులస్తులకు అందించక పోవడం బాదాకరమన్నారు. ప్రాణాలను సైతం అరచేతిలో పెట్టుకొని ఆకాశమంత చెట్టుపై ఎక్కి కుటుంబాన్ని సైతం పక్కకు పెట్టి జీవితంతో పోరాడే వ్యక్తి రాష్ట్రంలో దేశంలో ఒక్క గౌడన్న అని ఆయన గుర్తు చేశారు. జాబితాలో బేషరతుగా గౌడ కులస్తులను చేర్చి వారికి సైతం లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి ప్రోత్సహించాలని లేని పక్షంలో మోకు దెబ్బ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు చేపడుతామని ఆయన హెచ్చరించారు.

## ధాన్యం కొనుగోలు, తరలింపులో ప్రభుత్వం విఫలం: బీజేపీ నాయకులు పడాల

రాజాపేట ప్రభాతవార్త:

జూన్ నెలవచ్చిన ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి వడ్లను కొనుగోలు చేసి తరలించడంలో ప్రభుత్వం విఫలమైందని బీజేపీ రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్ అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి కల్లాల నుండి ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేకూర్చి ఖాతాల్లో డబ్బు త్వరగా వేయాలని, మిల్లర్ల దోపిడిని అరికట్టాలని, రాజాపేట బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం తహసిల్దార్ పొదిల రవికుమార్‌కి మెమోరాండం అందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్, మండల బీజేపీ అధ్యక్షులు కాయితి బాల్‌రెడ్డి, స్థానిక ఎంపీటీసీ దాచేపల్లి రాజు, మండల ప్రధాన కార్యదర్శి గవ్వల సిద్దేశ్వర్, యువమోర్చా మండల అధ్యక్షుడు బూర్గు శేఖర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎర్రగోకుల వినోద్, నాయకులు సోమసాని అశోక్, చిగుళ్ల బిరయ్య, దిడ్డి సత్యనారాయణ,



పుప్పాల నరేష్, బొంగోని నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సట్టు తిరుమలేశ కుమార్తె వివాహ వేడుకలు

### -హాజరైన పలువురు ప్రముఖులు, పెద్దలు

రాజాపేట ప్రభాతవార్త:

రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బిఆర్ఎస్ రాఊష నాయకులు సట్టు తిరుమలేశ రజనిల ఏకైక కుమార్తె వసుంధర శ్రీనివాస్ వివాహ వేడుకలకు పలువురు ప్రముఖులు హాజరై ఆశీర్వదించారు. శుక్రవారం రాజాపేటలో చలిమిడి ఫంక్షన్ హాల్లో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, బీఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగబాలు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు కాలే సుమలత, పడాల శ్రీనివాస్, మదర డైరీ డైరెక్టర్లు చింతలపూర్తి వెంకట్‌రామిరెడ్డి, ఆర్కాల గాళ్ రెడ్డి, జెడ్పిటిసి చామకూర గోపాల్, ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్, ఎంపీటీసీ దాచేపల్లి రాజు, అధ్యక్షులు కాయిటి బాల్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు సంధిల భాస్కర్ గౌడ్, యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, కన్జ్యూమర్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి బొద్దుల నగేష్‌కుమార్, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు, బిఆర్ఎస్ నేత మోత్కుపల్లి ప్రవీణ్‌కుమార్, యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటయ్య, గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా నాయకులు పిష్కె నర్సింగరావు, రాజాపేట సర్పంచ్ ఆడేపు ఈశ్వరమ్మ శ్రీశైలం, బీఆర్ఎస్ రాజాపేట మండల మహిళ అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, ఉపసర్పంచ్ బెజగం రాజేశ్వర్ గుప్తా, ఎర్ర గోకుల జస్వంత్, రేగు



సిద్ధులు, పీఏసీఎస్ చైర్మన్ చింతలపూరి భాస్కర్‌రెడ్డి, వైస్ చైర్మన్ కాకల్ల ఉపేందర్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నాగిర్తి రాజిరెడ్డి, బెదిర వీరేశం, ఆర్ఎస్ఎస్ అధ్యక్షులు గౌటే లక్ష్మణ్, రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, అధికారులు, ఉద్యోగులు, సర్పంచులు, ఎంపీటీసీలు, జర్నలిస్టులు, తోటి స్నేహితులు, బంధువులు, గ్రామస్తులు, అన్ని పార్టీల నాయకులు, ఆప్తులు అధిక సంఖ్యలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పలువురుని సట్టు తిరుమలేశ శాలువాతో సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు.

# పదోన్నతి పొందిన సిబ్బందికి ఘనంగా వీడ్కోలు

నెక్కొండ, జూన్ 9, ప్రభాతవార్త

మండలంలోని అలంకానిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందికి శుక్రవారం ఘనంగా వీడ్కోలు నిర్వహించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎంలుగా అరుణకుమారి యాదమ్మలు పనిచేశారు. ఇటీవల అరుణకుమారి హనుమకొండ జిల్లా రాయపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి యాదమ్మ, ఎలుకతుర్తి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సూపర్వైజర్లుగా పదోన్నతిపై వెళ్లారు. వీరిద్దరికి శుక్రవారం వైద్యాధికారి డాక్టర్ అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య అధికారి మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి బదిలీలు, పదవి విరమణ తప్పదు అన్నారు. ఎక్కడ పనిచేసిన సమర్థవంతంగా పనిచేస్తూ ప్రజలతో మమేకమై మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. అలాంటి వారిని ప్రజలు ఎప్పటికి మర్చిపోరన్నారు. ఈ కార్యక్రమంలో స్టాప్ నర్సు సునీత,



సూపర్‌వైజర్ రాజు, ఫార్మసిస్టు శ్రీనివాసచారి, సిబ్బంది వినోద సుజాత, ప్రభా కరుణ, దివ్య, ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ప్రజా గర్జన జయప్రదం చేయండి: చిగుళ్ల లింగం

రాజాపేట ప్రభాతవార్త:




జూన్ 11వ తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో లక్ష మందితో జరిగే ప్రజా గర్జనను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం కోరారు. శుక్రవారం రాజాపేటోల గోడపత్రికలను ఆవిష్కరించి మాట్లాడుతూ.. దేశంలోని, రాష్ట్రంలోని ప్రజా సమస్యలు పరిష్కారం చేయటంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి ఇంజ హేమలత, దయ్యాల సిద్ధులు, బొడ్డుల ఆదినారాయణ, నంద మల్లేశం, రచ్చ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ మహాసభ విజయవంతం చేయాలి: ఇంజ మహేష్ మాదిగ

రాజాపేట ప్రభాతవార్త:



ఎస్సీ రిజర్వేషన్‌ల వర్గీకరణ సాధనకై మహాజన నేత మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఈనెల 11న యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో శివసాయి ఫంక్షన్ హాల్‌లో ఉమ్మడి నల్లగొండ జిల్లా మహాసభ జరుగుతుందని, ఈ సభకు ముఖ్యఅతిధిగా సామాజిక పరివర్తకులు మందకృష్ణ మాదిగ హాజరవుతారని, అందుకు ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి అధిక సంఖ్యలో పాల్గొని, సభను జయప్రదం చేయాలని ఎంఈఎఫ్ రాజాపేట ఇంజ మహేష్, కాల్వపల్లి గ్రామంలో కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంజ స్టీవెన్, శ్రీరాములు, ఇంజ, బాబు, చేర్యాల నాగయ్య, చేర్యాల నరేష్, ఇంజ రాజు, ఇంజ ఏసు తదితరులు పాల్గొన్నారు.

## టీ రేపాక గ్రామంలో వాటర్ క్యాన్లు పంపినీ చేసిన బీర్ల ఐలయ్య

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



మండలంలోని టి రేపాక గ్రామంలో బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా హాజరై వాటర్ క్యాన్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం దళితులకు డప్పులు పంపినీ చేశారు. తాటి శ్రీను తల్లి మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన బీర్ల ఐలయ్యకు ఘనంగా గ్రామస్తులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**వెంకటాపురం (నూగురు), ప్రభాతవార్త :**

ఏజెన్సీలోని గిరిజన గ్రామాల ప్రజలు అసాంఘిక శక్తుల పట్ల అప్రమతంగా ఉండాలని ములుగు జిల్లా ఎస్పీ గౌస్ ఆలం అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఆలుబాక పంచాయతీలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంపును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. మావోయిస్టు ప్రాభవిత ప్రాంతంలో అనేక సమస్యలను ఉన్నాయి. ఈ ప్రాంతంలో పోలీసు సీఆర్పీఎఫ్ సిబ్బంది సమర్ధవంతంగా పనిచేసి కొన్ని సమస్యలను పరిష్కరించామని అన్నారు. మావోయిస్టులు అమాయక గిరిజనులకు వాడుకొని వారి కార్యకలాపాలను నిర్వహించేందుకు వాడుకుంటున్నారని అన్నారు. ఎవరికైనా సమస్యలు ఉంటే నేరుగా పోలీసు స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలన్నారు. మావోయిస్టులను ఆశ్రయించి ఇబ్బందులు పడవద్దని సూచించారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో పోలీసులు నింతరం ఉంటారని అన్నారు. అనంతరం మెగా హెల్త్ క్యాంపు ఆయన ప్రారంభించారు. ఈ క్యాంపులో కలిపాక, ముత్తారం, పెంకవాగు,




సీతారామ్‌పురం గ్రామాలకు చెందిన సుమారు 300ల మంది వైద్యపరీక్షలు చేసి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పాయం రమణ, సర్పంచ్ పూజారి ఆదిలక్ష్మీ, ఓఎస్డీ అశోక్, ఏఎస్పీ సంకీర్త్, సీ.ఐ శివప్రసాద్, ఎస్సైలు కొప్పుల తిరుపతిరావు, రేఖ అశోక్, హరీష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన జడ్పీచైర్మన్

**వెంకటాపూర్(రామప్ప), ప్రభాతవార్త :**



ములుగు నియోజకవర్గంలో వెంకటాపూర్ మండలం ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన చింతిరెడ్డి అనూజ్‌రెడ్డి తండి చంద్రారెడ్డి ఇటీవల మృతిచెందడంతో 5వ రోజుల కార్యక్రమానికి ములుగు జడ్పీచైర్మన్ కుసుమ జగదీశ్వర్ పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .. ఆత్మీయులు కాలం చేస్తే కుంగిపోకుంట మనోధైర్యంతో ముందుకు సాగాలని జడ్పీచైర్మన్ జగదీశ్వర్ అన్నారు. వారి కుటుంబానికి పార్టీ ఎప్పటికి అండగా ఉంటుందని వారి కుటుంబసభ్యులకు మనోధైర్యం కల్పించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ వెంకటాపూర్ మండలం అధ్యక్షులు లింగాల రమణారెడ్డి, గ్రంధాలయ చైర్మన్ గోవిందనాయక్, జడ్పీవైస్‌చైర్మన్ నాగజ్యోతి, ములుగు జడ్పీటీసీ సకినాల భవానీ, స్థానిక సర్పంచ్ ప్రసాదరెడ్డి, సీనియర్ నాయకులు బాషావేణి, నిరంజన్, తుమ్మ మల్లారెడ్డి, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలకు హాజరైన ఎమ్మెల్యే సీతక్క

**గోవిందరావుపేట, ప్రభాతవార్త :**

గోవిందరావుపేట మండలంలోని పసరా గ్రామంలో పీఎస్ఆర్ గార్డెన్స్‌లో శుక్రవారం బుర్ర వేణు కుమార్తె కుమారుడు పంచ కట్టు, నూతన వస్త్రాలంకరణ మహోత్సవానికి ఎమ్మెల్యే సీతక్క హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఉజ్వల భవిష్యత్తులో చక్కగా రాణించాలని ఎలాంటి ఆటంకాలు లేకుండా భవిష్యత్తు కొనసాగాలని దీవించారు. అదేవిధంగా కొండిరెడ్డి చెన్నారెడ్డి ఫంక్షన్‌హాల్‌లో జరుగుతున్న తాడ్వాయి మండల యూత్ కాంగ్రెస్ నాయకులు గంటా సాయిరెడ్డి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. పెళ్ళంటే నూరేళ్ళ పంట అని వధువరులు ఒకరినొకరు అర్ధం చేసుకుని కలకాలం కాపురం ఉండాలని దీపించారు. ఈ



కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, తాడ్వాయి సర్పంచ్ ఇర్ప సునీల్, ఇంత క్రింతి,గ్రామ అధ్యక్షులు, ఉపసర్పంచ్ బద్ధం లింగారెడ్డి, సదా శివుడు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## వార్డుమెంబర్ నారాయణకు పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన కాంగ్రెస్ నేతలు

**తాడ్వాయి, ప్రభాతవార్త :**



కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆదేశాల మేరకు తాడ్వాయి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు (వార్డు సభ్యులు) మోకాళ్ళ నారాయణ గత కొంతకాలంగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారని, హైద్రాబాద్‌లో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స తీసుకుని ఇటీవల కొన్ని రోజుల క్రితం వారి స్వగ్రామం అయిన తాడ్వాయిలో వారి నివాసం వద్ద తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తాడ్వాయి మండల కమిటీ పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకుని ఆర్థిక సహాంగా రూ.5వేలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అరెం లచ్చు పటేల్, సహకార సంఘం మాజీ చైర్మన్ పాక సాంబయ్య, తాడ్వాయి సర్పంచ్ ఇర్ప సునీల్‌దొర, తాడ్వాయి గ్రామ కమిటీ అధ్యక్షులు పాక రాజేందర్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాప్రతినిధులు మీరెక్కడా

**గోవిందరావుపేట, ప్రభాతవార్త :**

ప్రజాప్రతినిధులు మీరు ఎక్కడ అని .. రైతుల సమస్యలపై ఎందుకు స్పందించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లక్నవరం సరస్సు సాగునీరు పారకమైన కాలువలను ప్రజాప్రతినిధులు కన్నెత్తి చూడడం లేదని రైతులు ఆగ్రహ వ్యక్తం చేస్తున్నారు. అయితే రైతులు పండించే పంటలో లాభం రాకపోయినా కనీసం పెట్టుబడి వచ్చిన కూడా ఒక్కోసారి సరిపెట్టుకుంటూ ఉంటారు ఎందుకంటే మళ్ళీ పంటలోనైనా లాభం వస్తుందనే ఆశతో రైతు పంటను మొదలుపెడతాడు. కానీ చేతికొచ్చే పంట ఎండిపోయి తను పెట్టిన పెట్టుబడి రాకపోతే రైతు పరిస్థితి ఏంటి మరి ఇంకా కౌలు రైతు పరిస్థితి దారుణంగా మారిపోతుంది. గోవిందరావుపేట మండలంలో సాగునీటికి ప్రధాన వనరుగా లక్నవరం సరస్సు ఉంది. 8700



ఎకాలకు పైచిలుకు సాగునీరును అందిస్తుంది. అయితే సాగునీరు మాత్రం చివరి పారకం వరకు అందడం లేదు. పోయిన సంవత్సరం వర్షాలు అధికంగా పడడంతో కాలువలకు గండ్లు పడడంతో ప్రతి కాల్వకు గండ్లు పడి నీరుమొత్తం వృదాగా పోయి చివరి పొలాలకు నీరు అందక పొలాలు ఎండిపోయాయి.

## అక్రమంగా ఏర్పాటు చేసిన ప్రైవేటు విద్యాసంస్థల హోర్డింగ్‌లను తొలగించాలి -ఎస్ఎఫ్ఐ

**మంగపేట రూరల్, ప్రభాతవార్త :**

అక్రమంగా ఏర్పాటు చేసిన ప్రైవేటు విద్య సంస్థల హోర్డింగ్ ఫ్లెక్సీలను తొలగించాలని ఎస్ఎఫ్ఐ ములుగు జిల్లా కార్యదర్శి టీ.ఎల్.రవి మాట్లాడుతూ .. మండలంలో రాజుపేట ఎక్సలెంట్, రాధిక విద్యాసంస్థలు కొత్తగూడెం జిల్లా బయ్యారం గ్రామం విద్యా సంస్థలు, మగంపపేట మండలం రాజుపేటలో ప్రైవేటు విద్యాసంస్థలు విచ్చలవిడిగా రెచ్చిపోయి హోర్డింగ్ ఫ్లెక్సీలను నగరంలో పెద్దఎత్తున ఏర్పాటు చేసి ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఇంత జరుగుతున్నా విద్యా శాఖ అధికారులు పట్టి పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇంత జరుగుతున్నా విద్యాశాఖ అధకిఆరులు పట్టి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నాని అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా సంస్థల వేలలో మూతపడ్డాయని అన్నారు. ప్రభుత్వ విద్య సంస్థలను దెబ్బతీయడమే లక్ష్యం పెట్టుకుని అక్రమంగా ఎలాంటి విద్యాశాఖ అధికారులు అనుమతులు లేకుండా రాజుపేటలో విచ్చలవిడిగా హోర్డింగ్‌లు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి దొంగ ప్రచారాలు ప్రైవేటు విద్యాసంస్థలు ప్రచారం చేరస్తున్నాయన్నారు. విద్యార్థులను వారి



తల్లిదండ్రులను మభ్యపెడుతూ మా విద్యాసంస్థలో మీరు జాయిన్ కావాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఈ విషయంపై మండల విద్యాశాఖ అధికారులు స్పందించి రాజుపే.టలో అక్రమంగా ఏర్పాటు చేసిన హోర్డింగ్‌లను ఫ్లెక్సీలను తొలగించి యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేని యెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. నాయకులు నవదీప్, రమేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## బరిగలాని పల్లిలో బడిబాట కార్యక్రమం

**ములుగు, జూన్ 9, ప్రభాతవార్త :**

మండలంలోని బరిగలాని పల్లెలో ప్రధానోపాధ్యాయులు కొత్తపల్లి పోషన్న ఆధ్వర్యంలో శుక్రవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ బడుల్లో విద్యార్థులున చేర్పించాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు మాటా ్లడుతూ గత కొన్నేళ్లుగా పాఠశాలలో విద్యార్థులకు విద్య నైపుణ్యాలు, ప్రయోగ పాఠాలు, ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నేర్పిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా 2 జతల యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, పోషక విలువలతో కూడిన మధ్యాహ్న భోజనం, వారానికి మూడు కోడి గ్రుడ్లు అందిస్తారని, మీ పిల్లలను చేర్పించాలని ఆయన కోరారు. సర్పంచ్ గరిగ లత నర్సింగరావు మాట్లాడుతూ గ్రామస్థులు ప్రతి ఒక్కరు తమ పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని కోరారు. వేలకు వేల ఫీజులు చెల్లించి ఆర్థికంగా నష్టపోరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ కాయిత రమేష్, అంగన్‌వాడీ టీచర్ ప్రమీల, శిరీష, తల్లిదండ్రులు వీరబోయిన రాజేందర్, నరేష్, శ్రీధర్, సతీష్‌లు పాల్గొన్నారు.



## మంత్రి సత్యవతిరాథోడ్‌ను సన్మానించిన అంగన్‌వాడీ టీచర్స్

**నర్సంపేట, జూన్ 9, ప్రభాతవార్త**

తెలంగాణ సంక్షేమ సంబరాల కార్యక్రమం కోసం నర్సంపేటకు విచ్చేసిన మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు సత్యవతి రాథోడ్‌ని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో అంగన్‌వాడి ఈచర్స్ అండ్ హెల్పర్స్ యనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి నేతృత్వంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి మొక్కను బహూకరించారు. సన్మానించిన వారిలో ప్రాజెక్టు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గొర్రె రాధ, బత్తిని శిరీష, ప్రాజెక్టు నాయకులు వి.కస్తూరి, పి.సుధ, మల్లికాంబ, ఎస్తర్ ఉన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య...

## - సింగిల్విండో చైర్మన్ శ్రీనివాస్

చందుర్తి, ప్రభాతవార్త :

ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తుందని చందుర్తి సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో శుక్రవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వ హించారు. భారీ ర్యాలీ, బస్టాండ్ ప్రాంగణంలో మానవహారం నిర్వహించారు. విద్యార్థుల నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో సకల సదుపాయాలు, విశాలమైన తరగతి గదులు, ఆట మైదానం, త్రాగునీటి సౌకర్యంతో పాటు మరుగుదొడ్లు, కిచెన్ షెడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. విద్యతో పాటు మంచి పౌష్టికాహారం మధ్యాహ్న భోజనం ప్రభుత్వ పాఠశాలల్లో లభిస్తుందన్నారు. ఉదయం పూట అల్పాహారంగా రాగిజావ అందిస్తున్నారని, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు అందించ



డంతో పాటు కంప్యూటర్ శిక్షణ అందిస్తూ విద్యార్థులను ఆధునిక ప్రపంచ స్థాయి పోటీ పరీక్షలకు ఉపాధ్యాయులు కృషితో సన్నద్ధం చేస్తున్నారన్నారు. మండల విద్యాధికారి శ్రీనివాస దీక్షితులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సుశిక్షితులైన, అపార అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధన లభిస్తుందని, తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో తమవంతు కృషిచేయాలన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులతో పాటు రవాణా ఖర్చులు కూడా తల్లిదండ్రులకు భారంగా మారుతున్నాయని, గ్రామాల్లో 100 శాతం పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించేలా చూడాలని, ప్రైవేటు పాఠ శాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరు గైన విద్య ఉపాధ్యాయులు అందిస్తున్నారని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలో మెరుగైన విద్యను అందించాలనే లక్ష్యంతో విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల మౌలిక వసతులతో పాటు ఇంగ్లీష్ మీడియం విద్యాబోధన అందిస్తున్నారని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ మెంబర్ బత్తుల కమలాకర్, విద్యా కమిటీ అధ్యక్షులు మెంగని శ్రీనివాస్, ఎడ్ల శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు బోయినపల్లి తిరుపతి, విక్కుర్తి లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# నెంబరు ప్లేట్ లేని ట్రాక్టర్లపై కఠిన చర్యలు

## - ఎస్ఐ రమేష్

చందుర్తి, ప్రభాతవార్త :



నెంబరు ప్లేట్ లేని ట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని చందుర్తి ఎస్ఐ జిల్లెల్ల రమేష్ అన్నారు. చందుర్తి మండలం గత మూడు రోజులుగా నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో 513 ట్రాక్టర్లు, ట్రాలీలను గుర్తించడం జరిగిందన్నారు. ఇకపై నెంబర్ ప్లేట్ లేకుండా రోడ్లపై తిరిగే ట్రాక్టర్లపై చీటింగ్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు జిల్లాలో రిజిస్ట్రేషన్, నెంబర్ ప్లేట్ లేకుండా రోడ్ల మీద తిరుగుతున్న ట్రాక్టర్స్, ట్రాలీలపై గత మూడు రోజులుగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 513 వాహనాలను గుర్తించి అట్టి వాహనదారులకు జరిమానా విధించి, ట్రాక్టర్ డ్రైవర్లకు అవగాహన కల్పించి నెంబర్ ప్లేట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇకపై నెంబర్ ప్లేట్ లేకుండా వాహనం నడిపినా నంబర్ ప్లేట్ దాచినా లేదా కొన్ని నంబర్లు తొలగించినా చీటింగ్ కేసు నమోదు చేస్తామని ఎస్పీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారన్నారు. జిల్లాలో నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్నారని వీరికి చెక్ పెట్టడానికి జిల్లాలో ఐదవ తేదీ నుండి 8వ తేదీ వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ట్రాక్టర్స్ డ్రైవర్స్ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, పోలీసుశాఖ ఆధ్వర్యంలో నిత్యం తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ఇష్టారీతిన ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ వేగంగా నడుపుతూ తోటి వాహనదారులకు, ప్రజలకు, పాదచారులను భయభ్రాంతులకు గురిచేసినా, మైనర్ డ్రైవింగ్ చేసినా, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# సహకారి సంఘాల బలోపేతానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది

## ఎమ్మెల్సీ భాను ప్రసాదరావు,ఎమ్మెల్యే దాసరి మనోహర్,కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ కొండూరు రవీందర్రావు





ఎలిగేడు,ప్రభాతవార్త :

తెలంగాణ ప్రభుత్వ సహకార సంఘాలను బలోపేతం చేయడానికి ఎంతో కృషి చేస్తుందని ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్పు తానుపర్తి భాను ప్రసాదరావు, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహార్‌రెడ్డి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్రావు అన్నారు. శుక్రవారం ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామంలో 60 లక్షల సహకార బ్యాంకు నిధులతో నిర్మించిన నూతన సహకార బ్యాంకు భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, కేడిసిసి బ్యాంక్ చైర్మన్‌లు మాట్లాడుతూ గ్రామాల్లో రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి 40 సంవత్సరాల క్రితం ఏర్పడ్డ సహకార బ్యాంకు వ్యవస్థ అంచలంచెలుగా ఎదిగి 36 బ్యాంకులో ఉన్న వ్యవస్థ 72 శాఖలుగా విస్తరించింది అన్నారు. సహకార సంఘాల్లో కొత్తగా 4000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామని స్వయం ఉపాధి లోన్లు ఎస్బీఐ బ్యాంకుల కన్నా సహకార బ్యాంకుల్లోనే ఎక్కువ ఇచ్చామని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో కొనుగోలు చేయని విధంగా వరి కొనుగోలు చేస్తూ దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం సహకరించకున్నా రైతుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం రైతుల పంటలను చివరి గింజ వరకు కొనుగోలు చేస్తూ ఉన్న కొంతమంది ప్రతిపక్ష నాయకులు పనిగట్టుకుని ప్రభుత్వాన్ని విమర్శలు చేస్తున్నారని ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. కాంగ్రెస్ బిజెపి పాలిత రాష్ట్రల్లో రైతులకు కనీసం మద్దతు ధర చెల్లించడంలో విఫలం చెందారని విమర్శించారు. సహకార సంఘాల ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడిందని అది తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే సాధ్యమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తానుపర్తి స్రవంతి మోహన్‌రావు,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగా రేణుక రాజనర్సయ్య, సర్పంచి గొల్లె కావేరి భూమేష్, సింగిల్విండో చైర్మన్లు పుల్లూరి వేణుగోపాలరావు, గోవు విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ సావిత్రమ్మ, వైస్ చైర్మన్ కేడీసీసీ బ్యాంకు పింగళి రమేష్, కేడీసీసీ బ్యాంక్ సీఈవో సత్యనారాయణ, పెద్దపల్లి డిసిఓ విజల్ బోస్ డిడిఓ నాబార్డ్ కరీంనగర్ జయప్రకాష్, ధూళికట్ట బ్యాంక్ మేనేజర్ రమేష్, గర్రెపల్లి చైర్మన్ సందీప్‌రావు, కేడీసిసి డైరెక్టర్ చిన్నబొంకూరు సింగిల్ విండో చైర్మన్ మోహన్‌రావులతో పాటు సర్పంచులు, ఎంపీటీసీలు, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాల మంజూరు పట్ల బిజెపి నేతల హర్షం

## - ప్రధాని నరేంద్రమోడీ, బండి సంజయ్ చిత్రపటానికి పాలాభిషేకం

వేములవాడ, ప్రభాతవార్త :



రాజన్న సిరిసిల్ల జిల్లాకు మెడికల్ కళాశాల మంజూరు పట్ల హర్షం వ్యక్తం భారతీయ జనతా పార్టీ మండల, రూరల్ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద దేశ ప్రధాని నరేంద్ర మోడీ, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బిజెపి నేతలు మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి బిజెపితోనే సాధ్యమన్నారు. జిల్లాకు మెడికల్ కళాశాల మంజూరుకు కృషిచేసిన బండి సంజయ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్ రేగుల సంతోష్‌బాబు, బిజెపి రూరల్ మండల అధ్యక్షుడు జక్కుల తిరుపతి, పిన్నింటి హన్మాండ్లు, పరమేష్, వివేక్‌రెడ్డి, రామతీర్థపు హరీష్, గొల్లపల్లి వెంకటేష్, నామాల శేఖర్, మల్లారం తిరుపతి, సగ్గు రాహుల్, పర్శరాం, వెంకటేష్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎండోమెంట్ ప్రీమియర్ లీగ్ విజేతగా రాజన్న ఆలయ జట్టు...

వేములవాడ, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రీమియర్‌లీగ్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌లో చక్కని ప్రతిభ కనబరిచి వేములవాడ దేవస్థానం జట్టు విజేతగా నిలిచింది. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం హైదరాబాదులో నిర్వహించిన రాష్ట్ర వ్యాప్త ఎండోమెంట్ ప్రీమియర్ లీగ్ మ్యాచ్‌లో హైదరాబాద్ హెడ్ ఆఫీస్ జట్టుపై గెలుపొంది ఆ తర్వాత రంగారెడ్డి ఉమ్మడి జిల్లా జట్టుపై ఫైనల్‌లో ఘన విజయం సాధించారు. ఈ విజయాన్ని రాజరాజేశ్వరస్వామి దేవస్థాన యూనియన్‌కు అంకితం చేస్తున్నట్లు జట్టు సభ్యులు తెలిపారు. గెలుపొందిన రాజన్న ఆలయ టీమ్‌ను ఈవో కృష్ణప్రసాద్ అభినందించారు.

# వచ్చే నెల నుంచి వికలాంగులకు 4116 రూపాయలు

## - జడ్పిటిసి గుండం నర్సయ్య

ముస్తాబాద్, ప్రభాతవార్త.



దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా వికలాంగుల సమస్యలు తెలిసిన బిడ్డగా సిఎం కెసిఆర్ వికలాంగుల సమస్యలను, అవసరాలను గుర్తించి వారికి అందించే పెన్షన్‌ను 3,116 నుంచి 1000 రూపాయలు పెంచి వచ్చే నెల నుంచి వికలాంగులకు 4116 రూపాయలను అందజేస్తామని సిఎం కెసిఆర్ ప్రకటించడంతో జడ్పిటిసి గుండం నర్సయ్య హర్షం వ్యక్తం చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్నారని, సంక్షేమ పథకాలలో దేశానికి తెలంగాణ రాష్ట్రం రోల్ మోడల్‌గా నిలుస్తుందని, ఈ సాహసోపేత నిర్ణయం తీసుకున్న సిఎం కెసిఆర్‌కు వికలాంగుల తరుపున ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు.

# ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తిపై కేసు నమోదు

ముస్తాబాద్, ప్రభాతవార్త.



నామాపూర్ గ్రామానికి చెందిన గౌడుగు శ్రావణ్ తండ్రి భద్రయ్య వయస్సు 25 సంవత్సరాలు కలిగిన వ్యక్తి తన గ్రామంలో కుల సంఘం చిట్టీలో డబ్బులు తీసుకొని వాటిని కట్టమన్నందుకు గొడవ పడి వారిని బెదిరించాలనే ఉద్దేశ్యంతో ముస్తాబాద్‌లోని రాజీవ్ చౌక్ వద్ద పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు యత్నించగా, అతనిపై కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించామని ముస్తాబాద్ ఎస్ఐ ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. సంఘటన స్థలానికి తక్షణమే సిబ్బందితో చేరుకొని సమయస్ఫూర్తితో వ్యవహరించి, అతనిని వారించి అదుపులోకి తీసుకోవడంతో అతడు బ్రతికి బట్ట కట్టాడని, లేదంటే విషాద సంఘటన జరిగేదని స్థానికులు తెలిపారు.

# వృద్ధాప్యం మరో పసితనం: మంత్రి జగదీష్‌రెడ్డి

*సూర్యాపేట టౌన్, జూన్ 9 ప్రభాతవార్త*

వృద్ధాప్యం మరో పసితనం లాంటిదని, చిన్న పలుకరింపును కోరుకునే వయసు వారిదని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. దురాజ్‌పల్లిలో గల వివేకానంద ఆశ్రమంలో ఎసి సూట్ రూమ్‌ల శంఖుస్థాపన సందర్భంగా విచ్చేసిన మంత్రి ఆశ్రమంలోని అవ్వలను ఆప్యాయంగా పలకరించారు. గంటకుపైగా వారితో ఏకాంతంగా ముచ్చటించిన ఆయన వారి కుటుంబ పరిస్థితులు, ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ ఆత్మీయుల కోసం ఎంతగానో ఎదురుచూపులు చూసే మనసు వృద్ధాప్యంలోని వారిదని, అటువంటి వారు ఈ రోజుల్లో ఏకాకుల్లా వృద్ధాశ్రమాల్లో చేరుతున్నారన్నారు. ప్రేమ, ఆత్మీయత లేని సంసారాల వల్ల ఉద్యోగాల పేరిట దూరమైన కొడుకు, కోడళ్ల వల్ల, గృహ సంబంధమైన వివాదాలతో దూరంగా ఉంటున్నారన్నారు. కారణమేదైనా ఫలితం మాత్రం పండుటాకులైన తల్లిదండ్రుల మీద పడుతుందన్నారు. అమ్మా అన్న పిలుపు కోసం, నాన్న అన్న పలకరింపు కోసం గుండెల్ని అరచేతిలో పెట్టుకుని జీవిస్తున్నారని గద్గద స్వరంతో అన్నారు. ఇటువ ంటి వారిపై సమాజంలోని



ప్రతి ఒక్కరు ఆలోచన చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. వివిధ రంగాల్లో అపార అనుభవంతో కూడిన వృద్ధుల మేధాజ్ఞానాన్ని భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు సవరాల సత్యనారాయణ, ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజలకు అండ కేసీఆర్ సర్కారు

## కేసీఆర్ సంక్షేమ పథకం లేని ఇల్లు లేదు

*కోదాడ రూరల్, జూన్ 9 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా కెసిఆర్ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా స్థానిక గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ సంక్షేమ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ మాట్లాడుతూ గత ఏడు దశాబ్దాలుగా కా ంగ్రెస్, బిజెపి వాళ్లు పాలించారు కానీ కెసిఆర్ ఇస్తున్న పెన్షన్‌లు, గొర్రెల పంపిణీ, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి మరెన్నో పథకాలు నాటి పాలకులకు ప్రజలకందించడం చేత కాలేదని, కనీసం ఆలోచన కూడా రాలేదని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ అన్ని వర్గాల వారికి అండగా ఉంటుందన్నారు. సిఎంఆర్‌ఎఫ్ ద్వారా పేదలను ఆదుకుంటుందన్నారు. గృహలక్ష్మి, చేనేత, ఒంటరి మహిళలకు పెన్షన్, రైతన్నలకు రైతుబంధు, రైతుభీమా వంటి ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను కెసిఆర్ ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తుందన్నారు. కేసీఆర్ సంక్షేమ పథకం లేని ఇళ్లు లేదని, కెసిఆర్ చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని లబ్దిదారులందరూ ప్రజలు వివరించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం 67 సంవత ్సరాలు పాలించిన నాయకులకు ఎందుకు చేత కాలేదని, ఇన్ని పథకాలు ఎందుకు ఇవ్వలేదన్నారు. నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందన్నారు. అందుకే ప్రత్యేక రాష్ట్రం కోరుకుని సాధించిన తెలంగాణను బంగారు తెలంగాణ చేసుకున్నామన్నారు. కులవృత్తులకు అందిస్తున్న ప్రోత్సాహకం కోసం ఈ నెల 20వ తేదీలోను అందరూ ధరఖాస్తు చేసుకోవాలన్నారు. గిరిజన సంక్షేమం ద్వారా రూ. 2,04,67,000, 230 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్దిదారులకు, ఆరుగురు కులవృత్తుల వారికి ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ జిల్లా అధికారిణి దయానందరాణి, ఎంపిపిలు చింత కవితారెడ్డి, చుండూరు వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సొసైటీ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, బిఆర్‌ఎస్ పార్టీ నాయుకలు తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలనా దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్

*సూర్యాపేట టౌన్, జూన్ 9 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో నేడు జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించే సుపరిపాలనా దినోత ్సవ ఏర్పాట్లను శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు తెలంగాణ సాధించిన తరువాత సాధించిన విజయాలను ప్రజలకు వివరించనున ్నట్లు తెలిపారు. నూతన జిల్లాలు, డివిజన్లు, మండలాలు, గ్రామపంచాయితీలు, మున్సిపాలిటీల ఏర్పాటు ద్వారా ప్రజల ముంగిట్లోకి పరిపాలన రావడమే కాకుండా సులభతరంగా పర్యవేక్షిస్తున్న విషయాలను ప్రదర్శనశాల ద్వారా ప్రజలకు అవగతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాజేంద్రకుమార్, డిఆర్‌డీవో కిరణ్‌కుమార్, జడ్పీ సీఈవో సురేష్‌కుమార్, ఏవో శ్రీదేవి, డిఆర్‌డీవో కొమ్ము శంకర్, డీఈవో అశోక్, డిఎం రాంపతి, తహసీల్దార్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తున్న దర్శనీకుడు ముఖ్యమంత్రి కేసిఆర్

## -పుట్టుక నుండి మహాప్రస్థానం వరకు అనేక పథకాలు తెలంగాణలో ... కలెక్టర్ పమేలా

*భువనగిరి, ప్రభాతవార్త :*

ముఖ్యమంత్రి మేధోమధనం చేసి వివిధ రంగాల అభివృద్ధితో సంపద సృష్టిస్తూ సంక్షేమ కార్యక్రమాలను దిగ్విజయంగా నడిపిస్తున్నారని, అసాధ్యాలను సుసాధ్యం చేస్తున్నారని భువనగిరి శాసనసభ్యులు పైళ్ళ శేఖర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం భువనగిరి నియోజకవర్గానికి సంబంధించి స్థానిక ఎకే ప్యాలెస్‌లో సంక్షేమ సంబురాలు కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పైళ్ళ శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తరువాత అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి గత తొమ్మిదేళ్లగా ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని, ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న తెలంగాణలో ఇప్పుడు ఉత్సవాలు చేసుకుంటున్నామని అన్నారు. ప్రజలకు ఏమీ కావాలో ముందే ఆలోచించి వారి బాగు కోసం తెలంగాణ ఏ విధంగా ఉండాలనే ఆలోచనలతో ముఖ్యమంత్రి ముందుగా కరెంటు కష్టాలను తొలగించి ఒక సంవత్సరంలోపే 24 గంటల కరెంటు ఇచ్చారని, ఎక్కడో విదేశాలలో నిరంతరం కరెంటు ఉంటుందనే వార్తలు విన్నామని, ఇప్పుడు తెలంగాణలో చూస్తున్నామని, ఇది కలలో కూడా ఊహించనిదని అన్నారు. అనంతరం సాగునీరు రంగంపై దృష్టి సారించారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చెరువులు ధ్వంసం అయ్యాయని, మిషన్ కాకతీయ చేపట్టి చెరువులు పూడిత తీత ద్వారా ఇంత ఎండాకాలంలో కూడా నీళ్ళు ఉంటున్నాయని అన్నారు. ఇంటింటికి పైపులైన్‌ను వేసి ఇంటింటికి పైపులైన్‌ల ఏర్పాటుతో త్రాగునీరు అందించి ఫ్లోరోసిస్ భారి నుండి రక్షించారని, ఇది సాధారణ విషయం కాదని అన్నారు. అలాగే రైతుల కష్టాలు తీర్చారని, ఒకప్పుడు రైతుకు అప్పు కోసం మాత్రమే బ్యాంకు ఖాతా ఉండేదని, కానీ ఇప్పుడు రైతు బంధు, పెట్టుబడి సహాయం, ధాన్యం కొనుగోలు కోసం సరాసరి రైతు ఖాతాలోనికి డబ్బులు జమ అవుతున్నాయని, ప్రభుత్వమే ఉచిత కరెంటు, సాగునీరు,పెట్టుబడి సహాయం ఇచ్చి, రైతు బంధు ఇచ్చి ధాన్యం పండిన తరువాత కొనుగోలు చేస్తున్నదని, రైతు బాగు కోసం ముఖ్యమంత్రి గొప్ప ఆలోచనలు చేసి అసాధ్యాలను సుసాధ్యం చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి మధోమధనం చేసి అన్ని రంగాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి సందప సృష్టిస్తూ వివిధ సంక్షేమ కార్యక్రమాల కోసం, అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటుపడుతున్నారని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ .. తెలంగాణ సంక్షేమ పథకాల గురించి మాట్లాడితే సమయం సరిపోదని, మనిషి పుట్టినప్పటి నుండి మహాప్రస్థానం చేరే వరకు ఏదో విధంగా సంక్షేమ కార్యక్రమాలు ఉన్నాయని, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు కష్టపడుతున్నారని అన్నారు. మహిళల సంక్షేమ కోసం కళ్యాణలక్ష్మీ, కేసిఆర్ కిట్స్, గర్భిణీ స్త్రీలకు ఆర్ధిక సహాయం, న్యూట్రిషన్ కిట్స్ అందించడం జరుగుతున్నట్లు తెలిపారు. మన ఊరు మన బడి కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో అదనపు మౌళిక సౌకర్యాలు ఏర్పడుతున్నాయని, విద్యార్ధులకు అన్ని రకాల ఉప వేతనాలు, ప్రోత్సాహకాలు అమలు చేయడం జరుగుతున్నదని అన్నారు. దళిత బంధు పథకాన్ని సద్వినియోగం చేసుకుని ఎన్నో కుటుంబాలు బాగుపడుతున్నాయని అన్నారు. 15 కుల వృత్తుల వారికి ఒక లక్ష రూపాయల ఆర్ధిక సహాయాన్ని అందించడం జరుగుతుందని, అలాగే దివ్యాంగులు, వింతువులు, ఒంటరి మహిళలు, వృద్ధులు, తదితరులకు పెన్షన్‌లు అం దిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ సాంప్రదాయ బోనాలు, బతు కమ్మలు ఘనంగా చేసుకు ంటున్నామని అన్నారు. కొత్తగా గ్రామ పంచాయతీలు, మున్సి పాలిటీలు ఏర్పడ్డాయని, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాల ద్వారా క్షేత్రస్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతన్నాయని, గ్రామపంచాయతీలలో మున్సిపాలిటీలలో వైకుంఠదామాల ఏర్పాటులో మనిషి మరణించాక గౌరవంగా సాగనంపడం జరుగుతున్నట్లు తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో వివిధ సంక్షేమ కార్యక్రామలను ప్రజలకు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీ.ఎం అభయ్ స్కీం, దళితబంధు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, చేనేత వృత్తుల వారికి, లబ్ధిదారులకు గొర్రెల యూనిట్లు పంపిణీ, కుల వృత్తుల వారికి చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి సంస్థల అదనపు కలెక్టర్ దీపక్‌థివారీ, మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, జిల్లా రైతు సమన్వయ సమితి కన్వీనర్ అమరేందర్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ అమరేందర్‌గౌడ్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సీ.హెచ్.కృష్ణారెడ్డి, ఎంపీపీలు నరాల నిర్మల, ప్రభాకర్‌గౌడ్, ప్రణీత పింగళ్‌రెడ్డి, జడ్పీటీసీలు బీరు మల్లయ్య, పుష్పలత, ప్రభాకర్‌రెడ్డి, వాకిటి పద్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంక్షేమ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



